ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

ఆదివారం 18, అక్టోబర్ 2026 16 పేజీలు



## రైతు భూమికి భరోసా.. పంటకు రక్షణ

సీఎం రేవంత్‌తో మంత్రి తుమ్మల కీలక భేటీ

సీతారామ కాలువలకు పైపులు..

ఆయిల్‌పామ్ తోటల్లో కవర్డ్ కండక్టర్లు

9,767 ఎకరాల భూమి ఆదా..

భూసేకరణ వ్యయంలో రూ.2,148.74 కోట్ల తగ్గింపునకు అవకాశం

2లో

ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త: రైతుల భూమిని కాపాడటం.. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని తగ్గించడం.. ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు ప్రమాదాలను నివారించడం.. దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గోదావరి జలాలను నిల్వ చేసుకోవడం.. ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు సాధించడం లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు ప్రతిపాదనలు చేశారు.

## రాజకీయ జోక్యంతో అమ్మకానికి అంగన్‌వాడీ పోస్టులు




2లో

అమ్మ అధికారం, సిబ్బంది తీరుపై దరఖాసుదారుల అసంతృప్తి

టీచరుకు రూ. 2 నుండి రూ. 3 లక్షలు,

ఆయాకు లక్ష డిమాండ్.. పైకం చెల్లించిన వారి పేర్లు ఖరారు..??

ఎంపికల్లో నిబంధనలకు నీళ్లు...? చక్రం తిప్పుతున్న ప్రజాప్రతినిధులు..

ఇల్లందు, అక్టోబర్ 17, ప్రభాతవార్త: సంతలో మేకలు మందల్లా, అంగన్వాడీ టీచర్,ఆయా పోస్టులు మారాయని దరఖాస్తు దారులు వాపోతున్నారు. ఎంపికలు పారదర్శకంగా నిబంధనల ప్రకారం ఎంపిక చేస్తామంటూ ఎంపికల ను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తారని అని చెప్తున్నప్పటికీ స్థానికంగా అధికారులు మాత్రం నిబంధనలకు నీళ్లు వదిలి స్థానిక ప్రజాప్రతినిదుల ఒత్తిడికి తలొగ్గి ఎంపికలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లందు సిడిపిఓ కార్యాలయం సిబ్బంది పనితీరుపై పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రత్యక్షంగా బహిరంగంగా వారి పనితీరును ప్రశ్నిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వారికి అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేశారు అని ఇందులో స్థానిక సిడిపిఓ వ్యవహార శైలిపై అనేక అనుమానాలను ఎత్తిచూపుతున్నారు. దరఖాస్తుదారులు నేరుగా ప్రెస్ మీట్ లు పెట్టడం అధికారులకు ఫిర్యాదు చేయడం వంటివి చూస్తుంటే ఎంపికల్లో అవకతవకలు జరిగాయేమో నన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

## అడవుల రక్షణకు కెమెరా ట్రాప్స్

### వన్యప్రాణుల కదలికలపై నిరంతర నిఘా



2లో

స్మగ్లింగ్, వేటకు అడ్డుకట్ట

అడవుల అభివృద్ధికి మొక్కల పెంపకం

డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్



జూలూరుపాడు, ప్రభాతవార్త, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించడంతో పాటు అక్రమ వేట, అటవీ సంపద స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్‌సింగ్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని అటవీ ప్రాంతాల్లో కెమెరా ట్రాప్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కెమెరా ట్రాప్స్ ద్వారా నెలవారీగా వన్యప్రాణుల కదలికలు, వాటి సంచారం తదితర వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. శనివారం ఆయన జూలూరుపాడు అటవీ రేంజ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయ భవనం, పరిసరాలను పరిశీలించారు. అనంతరం నర్సరీని సందర్శించి పెంచుతున్న మొక్కలను పరిశీలించి వాటి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## వలస బాటలో.. పసి నవ్వులు!!



ఛత్తీస్‌గఢ్ చిన్నారులు...

చెట్ల నీడలో ఆటపాటలు...

పొలాల్లో తల్లిదండ్రుల రెక్కల కష్టం

2లో

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 17:చేసేందుకు పనులు లేక.. చేతిలో చిల్లిగవ్వ లేక.. కుటుంబ పోషణ భారమై.. అర్ధాకలితో అలమటిస్తూ.. కట్టుబట్టలతో కన్నతల్లి లాంటి సొంతూరిని వదిలి మైళ్ల దూరం ప్రయాణం.. పొట్ట చేత పట్టుకుని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి జూలూరుపాడు ప్రాంతానికి చేరుకున్న వలస కూలీల కుటుంబాల బతుకు ఇది. సొంత నేలపై ఉపాధి దొరకక.. పిల్లల కడుపు నింపేందుకు ఊరుకాని ఊరికి వచ్చిన ఈ కుటుంబాలకు ఇక్కడి భాష తెలియదు.. పరిచయాలు లేవు. అయినా.. బతుకు కోసం స్థానిక రైతులతో మమేకమై మిర్చి, పత్తి చేలల్లో చెమటోడ్చుతున్నారు. తల్లిదండ్రులు పొలాల్లో రెక్కలు ముక్కలు చేసుకుంటుంటే.. వారి చిన్నారులకు మాత్రం ఆ పొలాలే ప్రపంచమవుతున్నాయి. గుడారాలే ఇళ్లుగా.. చెట్ల నీడే ఆటస్థలంగా మారుతోంది. కష్టాల మధ్య పెరుగుతున్న ఆ చిన్నారుల కేరింతలు.. తమ కుటుంబానికి రేపటి మీద ఉన్న ఆశను చెబుతున్నాయి.

## అంగన్వాడీ టీచర్ ఎంపికల్లో..

# రాజకీయ జోక్యం..!!

**అమ్మ అధికారం, సిబ్బంది తీరుపై దరఖాసుదారుల ఆసంతృప్తి**

**టీచరుకు రూ. 2 నుండి రూ. 3 లక్షలు,**

**ఆయాకు లక్ష డిమాండ్.. పైకం చెల్లించిన వారి పేర్లు ఖరారు..??**

**ఎంపికల్లో నిబంధనలకు నీళ్లు...?**

**చక్రం తిప్పుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు..**

**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** సంతలో మేకలు మందల్లా, అంగన్వాడీ టీచర్,ఆయా పోస్టులు మారాయని దరఖాస్తు దారులు వాపోతున్నారు. ఎంపికలు పారదర్శకంగా నిబంధనల ప్రకారం ఎంపిక చేస్తామంటూ ఎంపికల ను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తారని అని చెప్పున్నప్పటికీ స్థానికంగా అధికారులు మాత్రం నిబంధనలకు నీళ్లు వదిలి స్థానిక ప్రజాప్రతినిదుల ఒత్తిడికి తలొగ్గి ఎంపికలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లందు సిడిపిఓ కార్యాలయం సిబ్బంది పనితీరుపై పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రత్యక్షంగా బహిరంగంగా వారి పనితీరును ప్రశ్నిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వారికి అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేశారు అని ఇందులో స్థానిక సిడిపిఓ వ్యవహార శైలిపై అనేక అనుమానాలను ఎత్తిచూపుతున్నారు. దరఖాస్తుదారులు నేరుగా ప్రెస్ మీట్ లు పెట్టడం అధికారులకు ఫిర్యాదు చేయడం వంటివి చూస్తుంటే ఎంపికల్లో అవకతవకులు జరిగాయేమో నన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో మొత్తం 80 పోస్టులు ఖాళీగా ఉండగా ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 5 టిచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ పోస్టులకు ఆయా ప్రాంతాలకు కేటాయించి కులాల వారీగా ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నిబంధనలను పాటించకుండా ప్రాథమిక ఎంపిక లిస్టులో ఇతర కులాలకు చెందిన వారి పేర్లను అర్హులుగా గుర్తించినట్లు సమాచారం.

### పోస్ట్ ను బట్టి డిమాండ్...

టీచర్ పోస్టుకు రూ 2లక్షల నుండి రూ 3 లక్షలు ఆయా పోస్ట్ కి రూ,లక్ష అంటూ ప్రజా ప్రతినిధులు పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో బెరసారాలు ఆడుతున్నారు. అంగన్వాడీ పోస్టులు ఖాళీగా ఉన్న ఆయా ప్రాంతాల పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు నేరుగా ఫోన్ల ద్వారా దరఖాస్తుదారులతో బేరసారాలు ఆడుతూ డిమాండ్ చేస్తున్నారట. ఐసిడిఎస్ అధికారులు విడుదల చేసిన నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్నప్పటికీ తాము సూచించిన అభ్యర్థులకే ఎంపిక నిర్వహిస్తారు అంటూ దరఖాస్తుదారులను తప్పుతోవ పట్టిస్తున్నారు.




### నిబంధనలకు నీళ్లు... ఎంపికపై అనుమానాలు...

ఎంపికల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనలకు స్థానికంగా స్కూట్ని చేసి ప్రాథమిక లిస్ట్ ఎంపిక చేసే సమయంలో అధికారులు నిబంధనలు పాటించడం లేదని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. కొన్ని సెంటర్లు నిబంధనల ప్రకారం క్యాస్ట్ రిజర్వేషన్ పాటించకుండా ఇతర కేటగిరీలకు చెందిన వారిని ప్రాథమిక ఎంపిక లిస్టులో అర్హులుగా ప్రకటించారని చెబోతున్నారు. దరఖాస్తు సమయంలో అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను జత చేసినప్పటికీ స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల ఒత్తిడితో కొందరి దరఖాస్తులకున్న ధ్రువీకరణ పత్రాలను తొలగించివేసి అనర్హులుగా గుర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఏ కేటగిరి వారి కైతే కేటాయించారో ఆ పోస్టులను వారితో మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది అలా కాకుండా అసలు అర్హతలేని వారిని ఎంపికల జాబితాలో అర్హులుగా ప్రకటించడం చూస్తుంటే ప్రజాప్రతినిధులతో పాటు సంబంధిత అధికారులు సైతం కుమ్మక్కైనట్టు అర్థమవుతుంది. ప్రభుత్వం సూచించిన నిబంధనలకు నీళ్లు వదిలి బేరసారాలు చేస్తున్న ప్రజాప్రతినిధులతో ఎంపికలు నిర్వహించే సిబ్బంది అధికారులు చేతులు కలిపి ఉంటారేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### అభ్యర్థుల వివరాలు పూర్తిగా బహిర్గతం చేయాలి...

తాము ఎక్కడైతే దరఖాస్తు చేసుకున్నామో ఆ సెంటర్ పరిధిలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఎంత మంది తిరస్కరణ గురయ్యారు ఏ నిబంధనల ప్రకారం తిరస్కరించారు ఎంపికైన అభ్యర్థులకు అర్హత ఏంటి మెరిట్ లిస్టును పూర్తిగా బహిర్గతం చేసి వారి తిరస్కరణకు గురైన వారికి గల అనార్హత ఏంటి అనేది ప్రకటించాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం అన్ని సక్రమంగా ఉన్న కొన్ని సెంటర్లలో స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు దరఖాస్తులను తిరస్కరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు.

# రైతు భూమికి భరోసా.. పంటకు రక్షణ

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అక్టోబరు 16న రెండు వేర్వేరు లేఖలు అందజేశారు. సీతారామ ఎత్తిపోతల పథకం పంపిణీ కాలువలను సాంకేతికంగా సాధ్యమైన చోట పైపుల వ్యవస్థగా మార్చాలని ఒక లేఖలో కోరగా.. ఆయిల్‌పామ్ తోటల్లో విద్యుత్తు లైన్లను కవర్డ్ కండక్టర్లుగా మార్చేందుకు రాష్ట్రస్థాయి ఉమ్మడి విధానం రూపొందించాలని మరో లేఖలో ప్రతిపాదించారు. అలాగే, దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆమోదించిన కాలువల వ్యవస్థతో పోలిస్తే పైపుల ద్వారా నీటిని పంపిణీ చేయడం వల్ల భూసేకరణ అవసరాన్ని గణనీయంగా తగ్గించవచ్చని మంత్రి వివరించారు. దీనివల్ల సుమారు 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు భూసేకరణ వ్యయంలో రూ.2,148.74 కోట్ల వరకు తగ్గింపు సాధ్యమవుతుందని అంచనా వేశారు. మరోవైపు ఆయిల్‌పామ్ తోటల్లో చెట్ల ఆకులు విద్యుత్తు తీగలకు తగలడం వల్ల ఏర్పడుతున్న సరఫరా అంతరాయాలు, ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

### దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వకు తక్షణ చర్యలు...

దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ఇసుక బస్తాలతో తాత్కాలికంగా నీటిని నిల్వ చేసే ప్రతిపాదనను మంత్రి తుమ్మల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆనకట్టపై సుమారు ఒక మీటరు నుంచి మీటరున్నర ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేయడం ద్వారా సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే అవకాశం ఉందని వివరించారు. దీనివల్ల ప్రస్తుతం గోదావరిలో ప్రవహిస్తున్న నీటిని సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చని, మూడు జిల్లాలకు తాగునీరు అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సుమారు రూ.30 లక్షల వ్యయంతో ఇసుక బస్తాలను ఏర్పాటు చేయవచ్చని, బస్తాల స్థాయి వరకు నీరు చేరిన తర్వాత కూడా ప్రవాహం కొనసాగితే అదనపు నీరు వాటిపై నుంచి ప్రవహించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రికి వివరించగా, పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

### ఖమ్మంకు వరాలు కోరిన తుమ్మల.....

ఖమ్మం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ముఖ్యంగా ఖమ్మం నగరంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) ఆమోదించి, అవసరమైన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబరు 9న కల్లూరిగూడెం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని, ఖమ్మంలో వెలుగుమట్ల హౌసింగ్ మోడల్ కాలనీని ప్రారంభించేందుకు రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను త్వరగా పరిష్కరించి, అర్హులకు స్థలాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### 6.74 లక్షల ఎకరాలకు సాగునీటి లక్ష్యం

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, సత్తుపల్లి, వైరా, ఖమ్మం నియోజకవర్గాల్లో 3,28,853 ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరో 3,45,534 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రతిపాదించారు. మొత్తంగా 6,74,387 ఎకరాలకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకంలో పంపిణీ కాలువల నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణ ప్రధాన సమస్యగా మారుతోందని తుమ్మల తన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమోదించిన పంపిణీ కాలువల నిర్మాణానికి సుమారు 11,162 ఎకరాల భూమి అవసరమవుతుందని అంచనా. ఎకరాకు సగటున రూ.22 లక్షల చొప్పున లెక్కిస్తే భూసేకరణకే దాదాపు రూ.2,455 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆయిల్‌పామ్ వంటి అధిక పెట్టుబడి అవసరమయ్యే పంటలు సాగు చేస్తున్న రైతుల భూములను సేకరించడం మరింత కష్టంగా మారుతోందని వివరించారు. అటవీ ప్రాంతాల్లో అటవీ హక్కుల చట్టం (ఆర్వోఎఫ్ఆర్), పరిహార అడవుల పెంపకానికి సంబంధించిన నిబంధనలు కూడా సవాళ్లుగా ఉన్నాయని పేర్కొన్నారు.

### రైతు సంక్షేమం.. ప్రజాధనానికి పొదుపు

సీతారామ ప్రాజెక్టులో పైపుల ఆధారిత పంపిణీ వ్యవస్థ, ఆయిల్‌పామ్ తోటల్లో కవర్డ్ కండక్టర్ల ఏర్పాటు, దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ, ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి పనులు.. ఈ ప్రతిపాదనలన్నింటి వెనుక ప్రజాప్రయోజనాలే ప్రధానంగా ఉన్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతుల భూమిని అనవసరంగా సేకరించాల్సిన పరిస్థితిని తగ్గించడం, సాగునీటి పనులను వేగవంతం చేయడం, విద్యుత్తు ప్రమాదాలను నివారించడం, అందుబాటులో ఉన్న జలాలను సమర్థంగా వినియోగించడం, ప్రభుత్వ నిధులను పొదుపు చేయడం లక్ష్యమని వివరించారు.

## వలస బాటలో.. పసి నవ్వులు !!

మొదటిపేజీ తరువాయి

### చేలే ఇల్లు.. గుడారమే నిలయం

ఉపాధి కోసం కుటుంబ సమేతంగా జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాలకు చేరుకునే వలస కూలీలు.. పొలాల సమీపంలో తాత్కాలిక గుడారాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. ఇంటి సౌకర్యాలు లేకున్నా.. పిల్లలను వెంటబెట్టుకుని బతుకుబాట సాగిస్తున్నారు. రైతులు సైతం తమ పొలాల్లో పనిచేసే కూలీలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నారు.

### పొద్దుపొడవక ముందే.. బతుకు పోరాటం

వారి రోజు సూర్యుడితోనే మొదలవుతుంది. పొద్దుపొడవక ముందే తల్లిదండ్రులు పొలాలకు బయలుదేరుతారు. మిర్చి, పత్తి చేలల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడుతూ.. చెమట చిందిస్తారు. ఆ రోజు సంపాదించిన కూలీతోనే కుటుంబానికి తిండి.. పిల్లలకు అవసరమైనవి సమకూర్చుకుంటారు. అలసటతో గుడారానికి చేరుకున్నా.. పిల్లల ముఖాలు చూడగానే ఆ కష్టం కొంత మరచిపోతారు.

### చెట్ల నీడలోనే.. చిన్నారుల బాల్యం

తల్లిదండ్రులు పొలాల్లో ఉన్నంతసేపు చిన్నారుల ప్రపంచం గుడారాల చుట్టూనే. చెట్ల కింద తోటి పిల్లలతో ఆడుతూ.. పాడుతూ.. కేరింతలు కొడుతూ గడుపుతున్నారు. బొమ్మలు లేవు.. ఆటస్థలాలు లేవు.. పాఠశాల వాతావరణం లేదు. అయినా.. ఉన్నదాంట్లోనే ఆనందాన్ని వెతుక్కుంటున్నారు. సొంతూరు దూరమైనా.. తమ బాల్యాన్ని మాత్రం వదులుకోలేదు.

### కష్టాల్లోనూ.. పిల్లలే సంతోషం

రోజంతా కష్టపడి సంపాదించిన కొద్దిపాటి డబ్బుతో కుటుంబాన్ని పోషించుకోవడమే వారికి పెద్ద సవాలు. అయినా.. పిల్లలతో కలిసి నాలుగు నవ్వులు నవ్వుకోవడమే వారి నిజమైన సంతోషం. రేపటి పని ఎక్కడ దొరుకుతుందో తెలియదు.. ఎప్పుడు మరో ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుందో తెలియదు. కానీ.. ఈ రోజు పిల్లలు కడుపునిండా తిని, కాసేపైనా హాయిగా ఆడుకుంటే చాలని భావిస్తున్నారు. జూలూరుపాడు మండలంలోని ఓ గ్రామీణ ప్రాంతంలో రోడ్డు పక్కన చెట్ల కింద సేదతీరుతున్న చిన్నారుల దృశ్యం ప్రభాతవార్త కంటపడింది. తల్లిదండ్రుల చెమట చుక్కలకు దూరంగా.. చెట్ల నీడలో కేరింతలు కొడుతున్న ఆ పసిముఖాలు చూపరులను కదిలించాయి. వలస బాటలో కష్టాలు ఎన్ని ఉన్నా.. పిల్లల నవ్వుల్లో మాత్రం వారి చిన్న ప్రపంచం కనిపించింది. ఈ వలస జీవుల జీవితంలోని మానవీయ కోణం.

# అడవుల రక్షణకు కెమెరా ట్రాప్స్

మొదటిపేజీ తరువాయి

రేంజ్ పరిధిలోని అటవీ విస్తీర్ణం, ఆర్ఓఎఫ్ఆర్ భూములు, అటవీ ప్రాంతాల్లో సంచరిస్తున్న వన్యప్రాణుల వివరాలపై ఆరా తీశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అటవీ మంటలపై అప్రమత్తంగా ఉండాలివేసవి సమీపిస్తున్న నేపథ్యంలో అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. రేంజ్ పరిధిలోని కొన్ని అటవీ ప్రాంతాల్లో రైతులు గుట్టలపై గొర్రెలను తీసుకెళ్లి రెండు, మూడు నెలలపాటు అక్కడే ఉంచి మేపుతున్నట్లు సిబ్బంది డీఎఫ్ఓ దృష్టికి తీసుకువచ్చారు. అటవీ ప్రాంతాల్లో అనుమతి లేకుండా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. కనకగిరిలో 15 చిరుతలు కనకగిరి అటవీ ప్రాంతంలో సుమారు 15 చిరుతపులులు సంచరిస్తున్నట్లు డీఎఫ్ఓ తెలిపారు. కనకగిరి అటవీ ప్రాంతానికి సమీపంలో జూలూరుపాడు, పెనుబల్లి రేంజ్‌లు ఉండటంతో చిరుతలు జనావాసాల్లోకి వచ్చే అవకాశాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేస్తామని చెప్పారు. నీటి లభ్యత తగ్గితే మార్చి, ఏప్రిల్ నెలల్లో వన్యప్రాణులు నీటి కోసం గ్రామాల వైపు వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వన్యప్రాణులకు అటవీ ప్రాంతాల్లోనే తాగునీరు అందుబాటులో ఉండేలా పర్షన్ ట్యాంకులు, నీటి తొట్లు, సోలార్ పంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 25 రేంజ్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు అటవీ రేంజ్ కార్యాలయాల్లో జరుగుతున్న కార్యకలాపాలు, రికార్డుల నిర్వహణ తదితరాలను పర్యవేక్షించేందుకు జిల్లాలోని 6 అటవీ డివిజన్ల పరిధిలో ఉన్న 25 రేంజ్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పది రోజుల్లో ప్రతి రేంజ్ పరిధిలో నిర్మాణ పనులతో పాటు కెమెరా ట్రాప్స్, రేంజ్ కార్యాలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను ప్రారంభిస్తామని తెలిపారు. 10 లక్షల మొక్కల పెంపకంవచ్చే ఏడాది ప్లాంటేషన్ కోసం కేంద్ర ప్రభుత్వ కాంపా నిధులతో జిల్లాలోని ఆరు అటవీ డివిజన్ల పరిధిలో 10 లక్షల మొక్కలను పెంచుతున్నట్లు డీఎఫ్ఓ తెలిపారు. వీబీజీ రామ్, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మరికొన్ని మొక్కలను పెంచేందుకు ప్రతిపాదనలు సమర్పించామని, జిల్లా కలెక్టర్ ఆమోదం లభించిన వెంటనే అదనపు నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కల పెంపకం చేపడతామని చెప్పారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు డీఎఫ్ఓ తెలిపారు. చంద్రుగొండ రేంజ్ పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. జూలూరుపాడు, చంద్రుగొండ, తల్లాడ, కారేపల్లి రేంజ్‌లలో వన్యప్రాణుల సంచారం అధికంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఆర్ఓ తేజస్విని, ఎఫ్ఎస్ఓ, ఎఫ్బిఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కిన్నెరసాని కాలువలో ఇద్దరు స్నేహితులు దుర్మరణం...

**పార్టీ అనంతరం ఈత కోసం**
**కాలువలో దూకి ఇద్దరు స్నేహితులు మృతి**
**రెండు కుటుంబాల్లో తీరని విషాదం**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: స్నేహితుడి నిశ్చితార్థ వేడుక ఇటీవల జరిగింది.. అందరూ కలిసి విందు చేసుకుంటూ సరదాగా గడిపారు. అంతలోనే ఇద్దరు స్నేహితులు ఈత కొట్టేందుకు కాలువలోకి దూకడంతో విషాదం చోటుచేసుకుంది. ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. అప్పటివరకు తమతో సంతోషంగా గడిపిన స్నేహితులు కళ్లముందే ప్రాణాలు కోల్పోవడంతో మిగిలిన వారంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వేణు



ఇటీవల నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం కొత్తగూడెంకు చెందిన ఐదుగురు, పాల్వంచకు చెందిన ఐదుగురు స్నేహితులు కలిసి మొత్తం పది మంది పాల్వంచలోని కేటీపీఎస్ వెళ్లే కిన్నెరసాని కాలువ కరకవాగు సమీపంలో విందు ఏర్పాటు చేసుకున్నారు. విందు అనంతరం రామవరం ప్రాంతానికి చెందిన ఎస్కే సమీర్ (23), తుడుం భరత్ (23) ఈత కొట్టేందుకు కాలువలోకి దూకారు. అయితే వారికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోతుండగా గమనించిన మిగిలిన స్నేహితులు వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి ఇద్దరూ మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న పాల్వంచ పట్టణ ఎస్ఐ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్నేహితుడి నిశ్చితార్థ వేడుక పార్టీకి వెళ్లి తిరిగి వస్తారని ఆశించిన యువకులు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది. కుమారుల మరణవార్త విన్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. స్నేహితులతో ఆనందంగా గడపాల్సిన వేళ ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

# వ్యవసాయ మోటార్ల దొంగల ముఠా గుట్టురట్టు

**ఏడుగురి అరెస్ట్, రూ. 2.80 లక్షల సొత్తు స్వాధీనం**

పెనుబల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

వ్యవసాయ పొలాల్లో విద్యుత్ మోటార్లు, కేబుల్ వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను వి.ఎం. బంజర్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సత్తుపల్లి రురల్ సీఐ సర్వయ్య, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.కె. షాకీర్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం... వి.ఎం. బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వ్యవసాయ పొలాల్లో వరుసగా మోటార్లు, వైర్లు దొంగతనానికి గురవుతుండటంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా క్రైమ్ నంబర్లు 196/2026, 197/2026, 198/2026, 199/2026, మరియు 200/2026 కింద మొత్తం ఐదు కేసులను సత్వరమే ఛేదించారు. ఈ దొంగతనాలకు సంబంధించి గణేష్‌పాడు



గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్, కళ్ళం జగన్, రావూరి నాగేశ్వరరావు; తిరువూరు మండలం కోకిలంపాడుకు చెందిన జొన్నలగడ్డ నాగరాజు; పాత కారాయిగూడెంకు చెందిన ఎస్.కె. రఫీ; ముత్తగూడెంకు చెందిన రావూరి సల్మాన్; పెనుగొల్లుకి చెందిన రావూరి లక్ష్మణరావులను పోలీసులు అరెస్ట్ చేశారు. రూ. 2,80,000 విలువైన సొత్తు స్వాధీనం.... నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 2,80,000 (రెండు లక్షల ఎనభై వేల రూపాయలు) విలువ చేసే 7 విద్యుత్ మోటార్లు, 200 మీటర్ల కేబుల్ వైర్ మరియు ఒక మోటార్ బాక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ముఠా ఏడుగురు కాగా నలుగురిని గుర్తించి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ, ఎస్ఐ తెలిపారు. విద్యుత్ మోటార్ల దొంగతనాల



గుట్టు రట్టును ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకున్నందుకు ఖమ్మం సిపి, కల్లూరు ఎసిపి వీఎమ్ బంజరు పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సై మాట్లాడుతూ వ్యవసాయ పరికరాల దొంగతనాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎస్.కె. షకీర్ హెచ్చరించారు. రైతులు తమ పొలాల వద్ద ఉన్న పరికరాలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామాలు లేదా పొలాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రజల ఆస్తుల పరిరక్షణకు వి.ఎం. బంజర్ పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు.

## చివరి భూముల వరకు గోదావరి జలాలు అందించాలి...

**సబ్ కలెక్టర్ ను కోరిన రైతులు.**

...వేంసూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త.

కరువు మండలం గా నెలకొన్న వేంసూర్ మండలంలోని చివర భూముల వరకు గోదావరి జలాలు అందే విధంగా కృషి చేయాలని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ను రైతుల కోరారు. రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా.రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కృషి ఫలితంగా త్వరలో గోదావరి జలాలు రానున్న దృష్ట్యా శనివారం సీతారామ ప్రాజెక్టు కాలవలను వేంసూర్ లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. చివరి భూముల వరకుగోదావరి జలాలు అంతే విధంగా చర్యలు తీసుకోవాలని



సొసైటీ అధ్యక్షులు గోపాలకృష్ణ,రైతులు బొంతు భాస్కరరావు,బొంతు విజయలక్ష్మి,పలువురు రైతులు సబ్ కలెక్టర్ ను కలిసి కోరారు.ఆయన వెంట నీటిపారుదల శాఖ డిఈ మరియన్న,ఆర్ఐ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## తల్లాడ లో అన్నదానం

తల్లాడ అక్టోబర్ 17 ప్రభాతవార్త

తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్న ప్రముఖ వ్యాపారి దగ్గుల నారాయణరెడ్డి దగ్గుల శ్రీనివాసరెడ్డి లగడపాటి నెహ్రు ప్రారంభించారు శనివారం దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దగ్గుల బద్రారెడ్డి, పసుమర్తి సత్యనారాయణ



భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మద్దులపల్లి లో బతుకమ్మ సంబరాలు

కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

: కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శనివారం పండుగ వాతావరణం లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.సర్పంచ్ పడిగ నాగమణి, ఉపసర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు, కార్యదర్శి కె.విక్రం ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి సర్పంచ్ పడిగ నాగమణి బతుకమ్మ ఆడారు.ఈ బతుకమ్మ సంబరాలలో వార్డు సభ్యులు,గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## నేరాలు-దారుణాలు



## రైతులు బిందు సేద్యంతో నీటి తడులు ఇవ్వాలి

**ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎంవి.మధుసూదన్**



కూసుమంచి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త ) :

కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటలు మిరప,మునగ,బొప్పాయి,ఆయిలపామ్ క్షేత్రాలను జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి ఎంవి.మధుసూదన్ శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు.ప్రస్తుతం ఉన్న ఎల్ నినో విపత్తు ఉద్యాన పంటల సాగు పై ఉన్న ప్రభావాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ సాగు నీటిని పొదుపుగా వాడుకోవాలని,మిరప రైతులు బిందు సేద్యం అందుబాటులో ఉంటే బిందు సేద్యం ద్వారా నీటి తడులు ఇవ్వాలని సూచించారు.తద్వారా నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు.అలాగే ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితిలో మిరపలో బీడ పురుగులు,తెగుళ్ల సమస్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ముఖ్యంగా నల్ల తామర పురుగు ఉధృతికి తగు నివారణ చర్యలను సూచించారు.ఆయిల్ పామ్ రైతులు మొక్కకు నాలుగు వైపులా సమానంగా తడిచే విధంగా బిందు సేద్యం ద్వారా తడులు ఇవ్వాలని,దీంతో పాటు నిర్ణిత మోతదులో ఎరువులు ఇవ్వాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాలేరు ఉద్యాన అధికారిణి పి.అపర్ణ,రైతులు శరత్,రాంగోపాల్, సాయికుమార్, రవి,రాజశేఖర్ రెడ్డి,రవీందర్,రామారావు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

కూసుమంచి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త ) :



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని గురువాయి గూడెం సర్పంచ్ బానోత్ భిక్షం నాయక్ అన్నారు. శనివారం పంచాయితీ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై,రంగురంగుల పూలతో బతుకమ్మను అందంగా పేర్చారు.నృత్య కోలాటంతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ గౌరమ్మను పూజిస్తూ ఆడి పాడారు.ఈ సందర్భంగా భిక్షం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని,పల్లె సంస్కృతిని, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని బతుకమ్మ చాటిచెబుతుందన్నారు. తుదపరి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పందిరి సంపత్ రెడ్డి,కార్యదర్శి పాల్గియా కుషా,వార్డు సభ్యులు నాగిరెడ్డి, పద్మ,గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## మిట్టపల్లి లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



తల్లాడ అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సర్పంచ్ పి స్వప్న పాల్గొని బతుకమ్మ యొక్క విశిష్టతను వివరించి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి రామ ఆశా వర్కర్లు శాంతకుమారి అంగన్వాడీ టీచర్ పుష్పకుమారి సత్యవతి వివోఏలు బానోతు లలిత బూరుగు భాను శ్రీ భద్రమ్మ పాల్గొన్నారు




## కొమరం భీమ్ విగ్రహావిష్కరణకు పలువురికి ఆహ్వానం

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 17)



దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు సెంటర్లో ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో నిర్మించిన ఆదివాసిల పోరాటయోధుడు కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణకు ఆకమిటీ గురువారం పలువురిని ఆహ్వానించింది అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే పోదాం వీరయ్యను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు అలాగే జిల్లా కలెక్టర్ అంకిత్ ను కలిసి విగ్రహావిష్కరణకు రావాల్సిందిగా కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు ఈనెల 22వ తేదీన కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కుంజా శ్రీనివాసరావు సర్పంచులు సుబ్బారావు కురసం రవి మాజీ ఎంపీటీసీ తిరుపతిరావు పలువురు నాయకులు పాల్గొన్నారు

## కొమరం భీమ్ విగ్రహ ఆవిష్కరణ జయప్రదం చేయాలని పర్ణశాల పంచాయతీ తీర్మానం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 17) దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్లో ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీం విగ్రహం



ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పర్ణశాల గ్రామపంచాయతీ సభ్యుల సమావేశంలో తీర్మానించారు పర్ణశాల గ్రామపంచాయతీ సాధారణ సమావేశం శనివారం సర్పంచ్ వాగే ఖాదర్ బాబు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మాట్లాడుతూ కొమరం భీమ్ ఆనాడు ఆదివాసి హక్కుల కోసం పోరాడిన ఫలితంగానే నేడు ఆదివాసీలకు అనేక హక్కులు ఎన్నికలలో అనేక రిజర్వేషన్లు కల్పించబడ్డాయని అన్నారు కొమరం భీమ్ విగ్రహం ఏర్పాటు ద్వారా భావితరాలకు ఆయన పోరాట పటిమ త్యాగాలు చిరకాలం నిలుస్తాయని అన్నారు ములకపాడులో అక్టోబర్ 22వ తేదీన కొమరం భీం విగ్రహం ఆవిష్కరణ జరుగుతున్నందున పర్ణశాల గ్రామపంచాయతీలో ఉన్న ఆదివాసీ ప్రజలందరూ ఆ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తీర్మానాన్ని ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేశారు పెద్ద బండిరేవు గ్రామ ప్రజలకి రైతాంగానికి తీవ్ర ఇబ్బందిగా మారిన సోయం సతీష్ ఇంటి నుండి కోటిపల్లి వరకు ఒకటిన్నర కిలోమీటర్ గ్రావెల్ రోడ్డుని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని దీంతోపాటు మరికొన్ని రోడ్లను అత్యవసరంగా నిర్మాణం చేపట్టడానికి సమావేశంలో తీర్మానించారు అనంతరం మహిళా వార్డు సభ్యులు మహిళలు కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడి పాడి సందడి చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాగే శ్రీధర్ కార్యదర్శి సురేష్ వార్డు సభ్యులు గుగులోత్ ఉమా సకినం శిరీష సకినం. సతీష్ సకినం వెంకటరమణ కుర్సం ముత్యాలక్క వాగే.అల్లేష్ సవలం భద్రయ్య మడకం లక్ష్మీ పూనెంకవిత మట్టా సమ్మక్కతదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ పండగకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 17)

పంచాయతీలకు సకాలంలో నిధులు రాక మౌలిక సదుపాయాలు కల్పించలేక పోతున్నారని తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా దసరా పండుగ వాతావరణంలో మహిళలు పెద్ద ఎత్తున జరుపుకునే బతుకమ్మ వేడుకలకు మౌలిక వసతులు కల్పించలేకపోతున్నాయని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు గత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిందని ప్రస్తుతం కనీస వసతులు కూడా కల్పించే స్థితిలో ప్రభుత్వం లేదని తక్షణమే గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు



ఏర్పాటు చేయాలని దోమలు పెరగకుండా మురుగు కాలువలు మరమ్మత్తులు చేయాలని బ్లీచింగ్ చల్లించాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి.రాముడు కో కన్వీనర్ జానీ పాషా లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుశనివారం ఆ పార్టీ గ్రామకమిటీల ఆధ్వర్యంలో వివిధ గ్రామ పంచాయతీ లలో మౌలిక సదుపాయాల కల్పనకోసం వినతిపత్రాలను అధికారులకు అందచేశారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బొల్లి వెంకటరావు సర్పంచ్ లు గుండిరవి శీలం కమల నాయకులు శీలం.చలపతి మడకం భూపతిరావు యూత్ కార్యదర్శి వాగే కృష్ణ జిలకరగంగరాజు జన్నూరి.జయసింహా పూసం దాస్ ఊడుగుల నీరీక్ష ఇరావు పాండ్ర రాంబాబు యనబోయిన కోటేశ్వరరావు తెల్లం సంజు నాగరాజు మడకం గంగరాజు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్మెన్ ను దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 17)

దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం విద్యుత్ లైన్మెన్ బండారి వెంకటేశ్వరరావును దూషించిన సంఘటనలో దుమ్ముగూడెం పోలీసులు నరసాపురం గ్రామానికి చెందిన రాచకొండ చైతన్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని సమాచారం మేరకు లైన్మెన్ వెంకటేశ్వరరావు నరసాపురం గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లి ఆఫ్ చేసి ఉన్న ట్రాన్స్ఫార్మర్ను ఆన్ చేసి విద్యుత్తును పునరుద్ధరించాడు తిరిగి వస్తున్న క్రమంలో చైతన్య అనే వ్యక్తి అకారణంగా ఇష్టానుసారంగా దూషించాడని బెదిరింపులకు పాల్పడ్డాడని అతనిపై దుమ్ముగూడెం పోలీస్స్టేషన్లో లైన్మెన్ ఫిర్యాదు చేశాడు దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విలేకరుల బెదిరింపులు తట్టుకోలేక హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ ఆత్మహత్య?

### సూసైడ్ నోట్‌లో పలువురి పేర్లు ప్రస్తావన..

### వేధింపులపై గతంలోనే ఫిర్యాదు చేసినట్లు వెల్లడి

పాల్వంచ క్రైమ్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



పాల్వంచలోని హెచ్‌పీ గ్యాస్ కార్యాలయంలో మేనేజర్‌గా పనిచేస్తున్న లక్ష్మీ నారాయణ భద్రాచలంలోని గోదావరి లాడ్జిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. తన ఆత్మహత్యకు కొందరు వ్యక్తుల వేధింపులు, బెదిరింపులే కారణమని పేర్కొంటూ సూసైడ్ నోట్ రాసినట్లు సమాచారం. సూసైడ్ నోట్‌లో పాల్వంచ గ్యాస్ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగితో పాటు ఆమె కుటుంబ సభ్యులు, మరికొందరు మీడియా ప్రతినిధుల పేర్లను లక్ష్మీ నారాయణ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. కార్యాలయంలో అక్రమ వసూళ్లకు తాను సహకరించడం లేదనే కారణంతో తనపై కక్ష పెంచుకుని, మానసికంగా వేధిస్తున్నారని ఆయన ఆరోపించినట్లు సమాచారం. అంతేకాకుండా, కార్యాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గతంలోనే ఉన్నతాధికారులను కోరినట్లు, తనను వేరే కార్యాలయానికి బదిలీ చేయాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. తనపై లైంగిక వేధింపుల ఆరోపణలతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం, ఈ వ్యవహారంపై అంతర్గత ఫిర్యాదుల కమిటీ విచారణ చేపట్టడం వంటి పరిణామాలను కూడా అందులో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి, సూసైడ్ నోట్‌లోని అంశాల ఆధారంగా పూర్తి వివరాలు వెలికితీయాల్సి ఉంది. మృతుడి ఆరోపణల్లో వాస్తవాలను విచారణ ద్వారా నిర్ధారించాల్సి ఉంది.



## పుష్పానికి పట్టాభిషేకం...

### విశ్రాంత సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. ఏ వి గిరి నరసింహారావు

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 17(ప్రభాత వార్త )



తెలంగాణ ప్రజారవాణా సంస్థ లో మూడు దశబ్దాలుగా విధులు నిర్వహిస్తూ అటు బద్రాచలం శ్రీరామనవమి పర్వదినం లో ఎంతో మంది ఆర్ టి సి కార్మికులకు మాత్రమే కాకా అందరికి హెల్త్ క్యాంపు నిర్వహించిన సామాజిక వేత్త విశ్రాంత సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.వి.గిరిసింహారావు తన కలం నుండి జాలువారిన అక్షర మాలా

పుష్పానికి పట్టాభిషేకం...
అక్కడ పూసిన ప్రతి పూవూ గౌరమ్మవుతుంది.
అక్కడ వేసిన ప్రతి మొగ్గా బొడ్డెమ్మవుతుంది.
ప్రతి పూబంతి మోము ..తంగేడు పూవర్ణమవుతుంది..
ప్రతి ఇంతి చేస్వర్గా ..గూనుగుధూళి రాలుస్తుంది..
" పూద్రోణులచుట్టూ పూబోణుల చక్రభ్రమణం"
ప్రతి వాడా తండా గుడీ చావడీ.... ఒక అద్భుత దృశ్యం.
దేవుణ్ని పూజించే పూవుని పూజించే సంస్కారం..
ఆశ్వీజమాస ప్రవేశాన ఈ గడ్డపై ఆవిష్కారం
నిండు నూరేళ్ళు బతుకమ్మా అంటూ పుత్తడిబొమ్మల్ని ముద్దాడేవనదేవత దీవెన ...బతుకమ్మ
సుమసౌరభాలతో శరద్వెన్నెలలు సమ్మిళితమై శ్రమజీవిని సేదదీర్చేవీవన ..బతుకమ్మ
గడ్డి మోపుల్ని నీటిబిందెల్ని మట్టి తట్టల్నీ ఎత్తె చేతులే పూరాశుల్ని తలపై ఎత్తుకునే శ్రమైక సౌందర్య సామూహ్యమే బతుకమ్మ
మనిషి పరిధినీ ప్రకృతి అవధినీ కలిపే సామీప్యమే.... బతుకమ్మ.

వీరులచేతిలో వజ్రాయుధాన్ని నేను...
కోటి తలల రాక్షస నిరంకుశత్వాన్ని ఎడమ కాలితో తొక్కి చంపగల శక్తి నాకే ఉంది.
జనుల మాట వినననటూ, తన మాటే శాసనమంటూ హక్కుల మాటత్తితే, రక్తపుటేరులు పారించిన నియంతలు ఎందరో నా కాళ్లకు మొక్కి శరణన్నారు.
నాతో తలపడిన నాజీలు ,కరుడుగట్టిన ఉన్మాదులు మట్టిలో కలిసిపోయారు.
నేనెవరో నియంతృత్వానికి చెప్పనక్కరలేదు.
హక్కుల కోసం గర్జించే ప్రతి గొంతులోనూ ప్రతిధ్వనిస్తాను .
నా నీడన పాలకులై నన్నే మాయ చేస్తే ..మీ మనుగడ అంధకారమేనని వేరే చెప్పాలా..?
ఫిరంగి దెబ్బలు, తుపాకీ చప్పుడు కొత్త కాదు.
దురహంకార అధికార మదాందులు జరిపిన మహా మారణ హోమం నుంచి ఉద్భవించిన మహా శక్తిని నేను.
శాంతి , సమానత్వం, సౌభాతృత్వం, పరిఢవిల్లు ప్రతి సమాజంలో నా అస్తిత్వం కనిపి స్తుంది.
నియంతలపాలిటీ సింహ స్వప్నాన్ని నేను. హక్కుల కోసం పోరాడే వీరుల చేతిలో వజ్రాయుధాన్ని నేను.



రచన: మొహిద్దీన్.
సెల్: 944208765

# మాదకద్రవ్యాల (డ్రగ్స్) నిర్మూలనకు విస్తృత చర్యలు

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**పటిష్ట నిఘా పెట్టాలి**

**శాఖలు సమన్వయంతో**

**పనిచేయాలి**

**మాదక ద్రవ్యాల నిర్మూలనపై**

**అధికారితో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మంవైద్య విభాగం, అక్టోబర్ 17(ప్రభాత వార్త )



జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, వినియోగం, విక్రయాలను అరికట్టడానికి పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్, వైద్య ఆరోగ్య, విద్య శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఎన్‌కార్డ్ (విదివీళిదీ) కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సంబంధిత అధికారుల నివేదిక ఆధారంగా జిల్లాలోని పురోగతిని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగంతో చదువులో వెనుకబడి, భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. మత్తు కోసం డబ్బుకోసం నేరాలకు, దొంగతనాలకు పాల్పడే అవకాశం పెరుగుతుందని, కుటుంబాల్లో గొడవలు, మానసిక ఒత్తిడి, బంధాలు దెబ్బతింటాయని అన్నారు. మంచి సమాజం కొరకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 55 గంజాయి/డ్రగ్స్ కేసులు నమోదు చేయగా, 137 మంది నిందితులను అరెస్టు చేశారన్నారు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు మార్గాలు, జిల్లాలోని అంతర్రాష్ట్ర రవాణా మార్గాలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కేసులలో మూలాలు, సరఫరాదారులు, కొనుగోలుదారులను పూర్తి స్థాయిలో గుర్తించి, ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద కఠిన చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ కళాశాల వద్ద ప్రత్యేక పెట్రోలింగ్ చేపట్టాలన్నారు. స్కూల్స్ వద్ద చాక్లెట్ల అమ్మకాలపై నిఘా పెట్టాలని, తరచు దాడులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జిల్లాలోని పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఇప్పటివరకు 57 అవగాహన సదస్సులు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీడ్రగ్ క్లబ్‌ల ఏర్పాటు, నిర్వహణను నిర్బంధం చేయాలన్నారు. కళాశాలల నుండి హై స్కూల్ ల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. డ్రగ్స్ బారిన పడిన వారికి కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాసం కల్పించేందుకు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రత్యేక డీ అడిక్షన్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్డ్ మత్తు బిళ్ళలు, ప్రిస్క్రిప్షన్ మందులు విక్రయించే మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. !!మాదక ద్రవ్యాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1908 కి సమాచారం అందించవచ్చుని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. ఫిరంగి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు దేవేందర్ రెడ్డి, అనిల్, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. జి. వీరన్న, పోలీస్ ఇన్స్పెక్టర్ వి. విజయ రాంకుమార్, అధికారులు, పాల్గొన్నరు.




## పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.



పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆయన సతీమణి నిష్టాశర్మ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు. పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకొచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ, కోలాటాలు ఆడి ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.



## యూపీహెచ్‌సీ వెంకటేశ్వర్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 17(ప్రభాత వార్త )



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు వెంకటేశ్వర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)లో శనివారం వైద్యాధికారి డాక్టర్ ఐ. దేవిశ్రీ నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఐ. దేవిశ్రీ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. పూలతో బతుకమ్మను పేర్చి ప్రకృతిని ఆరాధించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి పట్ల కృతజ్ఞతాభావం, కుటుంబ సంక్షేమం, సమాజ శ్రేయస్సు వంటి విలువలు ప్రతిబింబిస్తాయని తెలిపారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర స్థానిక పూలతో బతుకమ్మలను పేర్చడం తెలంగాణ గ్రామీణ జీవన సౌందర్యానికి, జీవవైవిధ్యానికి నిదర్శనమని వివరించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన భాద్యత మనపైన ఉందన్నారు. టీఎన్జీవోస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జయపాల్ మాట్లాడుతూ, తరతరాలుగా మహిళలు తమ సంస్కృతి, సంప్రదాయాలను పాటలు, ఆచారాల రూపంలో భావితరాలకు అందిస్తున్నారని తెలిపారు. బతుకమ్మ వంటి పండుగలు తెలంగాణ వారసత్వ సంపదను పరిరక్షి ంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. టీఎన్జీవో నాయకులు బి వీరన్న మాట్లాడుతూ, ప్రభుత్వ పరిపాలనలో మహిళా ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విధి నిర్వహణలోని ఒత్తిడిని పక్కనపెట్టి ఉద్యోగినులంతా ఒకే వేదికపై సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం మన సంప్రదాయనికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమం టీఎన్జీవోస్ మెడికల్ ఫోరం అధ్యక్షులు సీహెచ్. సైదులు, సిబ్బంది సౌజన్య, హసీనా, షమీం, ముదసర్, గౌరీ, ఏ ఎన్ ఎం లు శారద, ప్రసన్న, రహీంబి, సంధ్య, కావ్య, ఆశా కార్యకర్తలు రామాదేవి, వెంకటలక్ష్మి ్మ, స్వరూప, పాపమ్మ, ఈశ్వరమ్మ, లక్ష్మి ్మ, శశి, స్వప్న తదితరులు పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలతో, ఉత్సాహభరితమైన పాల్గొనికతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## అడవుల సంరక్షణనే... జీవవైవిధ్య పరిరక్షణ

**ఎమ్మెల్యే శ్రీ జారే ఆదినారాయణ**

**విఎస్ఎస్ కమిటీకి 5 లక్షలు రూపాయలు చెక్కు అందజేత**

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 17(ప్రభాతవార్త):



అన్నపురెడ్డిపల్లి వన సంరక్షణ సమితికి 5 లక్షల రూపాయలు చెక్కును అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అందజేశారు. అన్నపురెడ్డిపల్లిలోని బాంబు ప్లాంటేషన్ పై అటవీ శాఖకు వచ్చిన ఆదాయం 10 లక్షలు రూపాయల్లో స్థానిక వన సంరక్షణ సమితి(విఎస్ఎస్) చెందాల్సిన 50 శాతం వాటా నగదు ఐదు లక్షలు రూపాయలు చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అటవీ శాఖ అధికారులు శనివారం ఇచ్చారు. అడవులు జీవవైవిధ్యానికి మూలాధారంమని. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో అడవులు కీలక పాత్ర పోషిస్తాయని. ఎమ్మెల్యే ఆదినారాయణ పేర్కొన్నారు. అడవులను సంరక్షి ంచడం ద్వారా ప్రకృతి సంపదను కాపాడటమే కాకుండా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చుని స్పష్టం చేశారు. అటవీ సంరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై వన సంపద పరిరక్షణకు సహకరించాలన్నారు. అడవుల సంరక్షణ వల్ల సమాజంలోని ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె తేజస్వి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె. లక్షీ ్మపతి, బీట్ ఆఫీసర్ రాజేష్, అన్నపురెడ్డిపల్లి వన సంరక్షణ సమితి సభ్యులు. అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.

## మర్యాద పూర్వకంగా హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా జడ్జి, జిల్లా కలెక్టర్, మరియు పోలీస్ కమిషనర్.

ప్రభాతవార్త గాంధీ చౌక్ అక్టోబర్ 17.







శనివారం నాడు ఖమ్మం జిల్లా పర్యటన లో భాగంగా ఎన్.ఎస్పి అతిథి గృహానికి చేరుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా కు స్వాగతం వ లంక ం తా , మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసిన ఖమ్మం జిల్లా జడ్జి. జస్టిస్ ఎం. నాగరాజు, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తులు.




## కార్మికుల బకాయిలు రూ.4.50 కోట్లు చెల్లించాలి

**సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేపిసీ ధర్నా**

**దసరాలోగా బకాయిలు చెల్లించకుంటే కుటుంబాలతో కలిసి పికెటింగ్**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



కోయ గూడెం ఎల్ఎస్ఎన్ఓబీలో విధులు నిర్వహించిన కార్మికులకు రావాల్సి న వేతనాలు, ఈపీఎఫ్, బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. కార్మికులకు సుమారు రూ.4.50 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని, సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని వాటిని ఇప్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రాశుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు వంగ వెంకట్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి, ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకుడు డి.ప్రసాద్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలి మాట్లాడుతూ.. దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. బకాయిల చెల్లింపుపై ఎల్ఎస్ఎన్ కంపెనీ యాజమాన్యం మొండి వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. బకాయిల విషయంపై స్థానిక ఎమ్మెల్యే, పోలీసు ఉన్నతాధికారులకు ఇచ్చిన హామీలను సైతం కంపెనీ యాజమాన్యం విస్మరించిందని నాయకులు ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. బకాయిలు చెల్లించని పక్షంలో కార్మిక కుటుంబాలతో కలిసి హెడ్ ఆఫీస్ ఎదుట పికెటింగ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ నాయకులు దేవరకొండ శంకర్, జి.వీరస్వామి, కిష్టాపర్, ఐఎఫ్టీయూ నాయకులు ఎన్.సంజీవ్, సీఐటీయూ నాయకులు ఎస్.ఏ.నబీ, భూక్య రమేష్, టీయూసీఐ నాయకులు పాయం వెంకన్న, పెద్దబోయిన సతీష పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో మహా అన్నప్రసాద వితర ఆధ్యాత్మిక సేవలో ఆళ్ల మురళి

**కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో అన్నదానం**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెం 28వ డివిజన్ రైటర్ బస్తీ గొల్లగూడెం రైల్వే కాలనీలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా ఆళ్ల మురళి మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ఐక్యంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కేకే శ్రీను, ఎండీ దావూద్, సీపీఎం మహిళా కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 54 సబ్‌స్టేషన్లు స్కాడాతో అనుసంధానం

**ఆర్టీఎఫ్ఎంఎస్‌తో విద్యుత్ సేవలు మరింత మెరుగు**

కొత్తగూడెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించి, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ (ఆర్టీఎఫ్ఎంఎస్)ను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు టీజీఎన్పీడీసీఎల్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. సర్కిల్ పరిధిలోని 54 సబ్‌స్టేషన్లను స్కాడాతో అనుసంధానం పూర్తి చేయగా, మరో ఏడు సబ్‌స్టేషన్లలో పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించారు. ఆర్టీఎఫ్ఎంఎస్ ద్వారా విద్యుత్




ఫీడర్ల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచవచ్చని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు, ఓవర్‌లోడ్, వోల్టేజ్ హెచ్చుతగ్గులు వంటి సమస్యలను తక్షణమే గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయవచ్చన్నారు. తద్వారా సమస్యల పరిష్కారం వేగవంతం కావడంతో పాటు విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు పట్టే సమయం తగ్గుతుందని వివరించారు. స్కాడా కంట్రోల్ రూమ్ నుంచే విద్యుత్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షి ంచడం, ఫీడర్లలో అంతరాయాలు ఏర్పడిన వెంటనే అలర్ట్‌లు పొందడం, విద్యుత్ వినియోగం, వోల్టేజ్ స్థాయిలు, లోడ్ వివరాలను విశ్లేషించడం ఈ వ్యవస్థ ప్రధాన ప్రయోజనాలని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ వినియోగదారులకు మెరుగైన, నిరంతర విద్యుత్ సేవలు అందించేందుకు టీజీఎన్పీడీసీఎల్ కృషి చేస్తోందని ఎస్ఈ మహేందర్ తెలిపారు.

## కాయకల్ప్ అవార్డుల్లో జిల్లాకు వంద శాతం విజయం

**ఐదు టీవీవీపీ ఆసుపత్రులకు అవార్డులు.. వైద్య సిబ్బందికి కలెక్టర్ అభినందనలు**

కొత్తగూడెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

కాయకల్ప్ అవార్డుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వంద శాతం విజయాన్ని నమోదు చేసిందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. జిల్లాలో కాయకల్ప్ కార్యక్రమంలో పాల్గొన్న ఐదు తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) ఆసుపత్రులూ అవార్డులు సాధించడం అభినందనీయమన్నారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో అవార్డులు సాధించిన ఆసుపత్రుల బృందాలను కలెక్టర్



అభినందించారు. భద్రాచలం, మణుగూరు, అశ్వారావుపేట, ఇల్లందు, పాల్వంచ ఆసుపత్రులు అవార్డులు, ప్రశంసా పురస్కారాలు సాధించడం వైద్య సిబ్బంది సమష్టి కృషికి నిదర్శనమని కలెక్టర్ పేర్కొన్నారు. పాత భవనాలు, మారుమూల గిరిజన ప్రాంతాల్లో అనేక సవాళ్లు ఉన్నప్పటికీ పరిశుభ్రత, పారిశుద్ధం, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు రాష్ట్రస్థాయి పర్యావరణహిత అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. మణుగూరు, అశ్వారావుపేట ఆసుపత్రులు తొలి ప్రయత్నంలోనే అవార్డులు సాధించడం విశేషమన్నారు. ఆసుపత్రుల్లో వైద్య వ్యర్థాల నిర్వహణ, ఇన్‌ఫెక్షన్ల నియంత్రణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సేవల నాణ్యతను నిరంతరం మెరుగుపరచాలని సూచించారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని వైద్య బృందాలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ జి. రవిబాబుతో పాటు సంబంధిత ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, నర్సింగ్, పారామెడికల్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. అవార్డుల సాధనకు కృషి చేసిన ప్రతి ఒక్కరినీ కలెక్టర్ అభినందించారు.

## ఘనంగా సాయిబాబా మందిరం 24వ వార్షికోత్సవం

**తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు**

**భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 17:

మండల పరిధిలోని వెంగన్నపాలెంలో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం 24వ వార్షికోత్సవ వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా సాయిబాబా విగ్రహానికి వివిధ రకాల పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకం



నిర్వహించారు. అనంతరం భక్తులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు సాయినామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మందిరం అర్చకులు శ్రీ మాదిరాజు శ్రీ రామచంద్రమూర్తి, సాక్రిష్ణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబా ఆశీస్సులు అందరికీ కలగాలని, గ్రామాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవానికి వచ్చిన భక్తుల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయానికి భక్తుల రాక కొనసాగడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో మందిరం అధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, కంచర్ల రామారావు, కేశవరావు, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, సుబ్బారావు, రమేష్ తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.

## ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓపెన్ ఇంటర్మీడియట్, పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిశాయి. చివరి రోజు పరీక్షలు సజావుగా సాగాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శంభు ప్రసాద్ వెల్లడించారు. చివరి రోజు నిర్వహించిన ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షకు 61 మందికి గాను 50 మంది హాజరయ్యారు. మరో 11 మంది గైర్హాజరయ్యారు. పదో తరగతి పరీక్షకు 36 మందిలో 29 మంది పరీక్ష రాయగా, ఏడుగురు గైర్హాజరయ్యారు. పరీక్షల ని ం ్ వ ఎ ్ ా ణ న ్ ం పర్యవేక్షి ంచేందుకు జిల్లా విద్యాశాఖాధికారి రెండు కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మరో రెండు కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల సమయంలో ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈఓ తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాలలకు రోస్టర్ పాయింట్ల కేటాయింపులో న్యాయం చేయాలి

**గ్రూప్-III నియామకాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి**

**మధిర తహసీల్దార్‌కు మాల మహానాడు వినతి**

మధిర, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో గ్రూప్–III కేటగిరీలో మాలలకు రోస్టర్ పాయింట్ల కేటాయింపులో న్యాయం చేయాలని మాల మహానాడు మధిర పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మధిర తహసీల్దార్ రాళ్ల బండి రాంబాబుకు కమిటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రూప్–III కేటగిరీలో మాలలకు 22వ రోస్టర్ పాయింట్ నుంచి కేటాయింపులు ఉన్నాయని దీనివలన ప్రారంభ రోస్టర్ పాయింట్ల పరిధిలో మాలలకు



తగిన అవకాశం లభించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో రోస్టర్ విధానాన్ని సమీక్షించి, మాలలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు... గ్రూప్–III నియామకాల్లో 1 నుంచి 10 పాయింట్ల పరిధిలో ఒక పాయింట్, 11 నుంచి 20 పాయింట్ల పరిధిలో మరో పాయింట్ మాలలకు కేటాయించేలా తమ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించాలని కమిటీ డిమాండ్ చేసింది. ప్రస్తుత రిజర్వేషన్ నిబంధనలు, రోస్టర్ విధానం, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ సభ్యులు, విశ్రాంత ఎంఈఓ ప్రభాకర్ రావు, మధిర నియోజకవర్గ పట్టణ మాల మహానాడు బాధ్యులునల్లపు శేఖర్, మోచర్ల సురేష్, గౌరవ సభ్యులు గండమాల ప్రసాద్, రెంటపల్లి ఫ్రాన్సిస్, జూపూడి వెంకటేశ్వరరావు, గొట్టిముచ్చు రమేష్, యమాల ప్రకాష్, రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్షులు అధూరి అబ్రహం, వేల్పుల శ్రీనివాసరావు, రామాల సురేష్, వేల్పుల శివ తదితరులు పాల్గొన్నారు.




మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు.





ఎర్రుపాలెం, అక్టోబర్ , 17 ప్రభాతవార్త.

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు గారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు నేడు 7వ రోజు ఉత్సవంలో భాగంగా ఉదయం 500 గంటల నుండి నిత్య పూజకార్యక్రమములు, ఈరోజు అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఉదయం 10 గంటలనుండి సామూహిక చండీ హోమం నిర్వహించడం జరిగినది. ఈరోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా సుమారు 800 మంది స్వామి వారి అన్న ప్రసాదములు సేకరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ, ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ ఆలయ అర్చకులు మరియు సిబ్బంది గ్రామస్తులు భక్తులు పాల్గొనడం జరిగినది.

# భట్టి విక్రమార్క మధిరకే కాదు తెలంగాణరాష్ట్రానికి ఆదర్శం.

**మోటార్ సైకిల్ ర్యాలీ విజయవంతం.**

**IIOకోట్లతో లింక్ రహదారులు ఏర్పాటు**

బోనకల్, ప్రభాతవార్త :

డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిర నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ అన్నారు. మండలంలోని మోటమర్రి నుండి అన్ని గ్రామాల మీదుగా 1000 బైక్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా అధ్యక్షుడు జెండా ఊపి ప్రారంబించారు. బోనకల్ మండలంలో గ్రామాల మధ్య దూరాలను తగ్గించేందుకు ఏర్పాటు చేసిన లింక్ రహదారుల మీదుగా ఈ బైక్ ర్యాలీ కొనసాగింది. గోవిందాపురం ఇంటిగ్రేటెడ్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ మధిర నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఘనత డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు దక్కిందన్నారు. అభివృద్ధి శిలాఫలకాలు అడుగడుగునా కనిపించడమే దీనికి నిదర్శనమన్నారు. విద్య, ఇందిరమ్మ ఇళ్ళు, విద్యుత్



తదితర రంగాలకు కోట్టాది రూపాయిల నిధులను కేటాయించారన్నారు. బోనకల్ మండలాన్ని సోలార్ మోడల్ మండలంగా తీర్చిదిద్ది ఇతర మండలాలకు విద్యుత్ సరఫరా చేసే స్థాయికి ఎదగడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యుత్ రంగంలో కొత్త ఒరవడిని సృష్టించారన్నారు. దీనిలో భాగంగానే లక్ష్మీపురం, బ్రాహ్మణపల్లి, చిరునోముల గ్రామాలలో సబ్ స్టేషన్ ల నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. మండలంలో అర్హులైన 2434 మందికి రేషన్ కార్డులు, ఎస్సీ కాలనీల రోడ్లకు 12కోట్ల రూపాయిలను గ్రామాలలో అంతర్గత రహదారులకు 480 కోట్ల రూపాయిలతో రోడ్ల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. మొదటి దఫాగా 450 ఇళ్ళు నిర్మించామన్నారు. మండలవ్యాప్తంగా 3310 సోలార్ యూనిట్లను ఏర్పాటు చేశామన్నారు.



అదేవిధంగా 1310 వ్యవసాయ పంప్ సెట్లకు సోలార్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్కు అధిక ప్రాధాన్యతను ఇస్తూ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ లెస్ డెస్సియల్ పాఠశాలను నిర్మాణం పూర్తి అవుతుందన్నారు. రావినూతల, తిరునోముల గ్రామాలలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. డిప్యూటి సిఎల మల్లు భట్టిని క్రమార్క కలల స్వప్నమైన ఇందిరమ్మ డైకి ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా మొదటివిడత మండలానికి 700 యూనిట్ల గేదెలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కుమార్. బిసి నాయక్. ఎర్రంశెట్టి సుబ్బాచావు అన్ని గ్రామాల సర్పంచ్లు పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనుబంద సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా శెట్టిపల్లి

ఎర్రుపాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త.



రామన్నపాలెం గ్రామమునకు చెందిన, శెట్టిపల్లి సంగిరెడ్డి పి ఆర్. టి. యు టిఎస్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శిళిగిగిగిళీ 6వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నల్గొండ పట్టణంలో 2026 అక్టోబర్ 15, 16 తేదీలలో జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశం లో ఎర్రుపాలెం మండల నాయకులకు అవకాశం కల్పించారు. రామన్న పాలెం గ్రామానికి చెందిన శెట్టిపల్లి సంగిరెడ్డి పీఆర్టీయూ సంఘంలో నిబద్ధతతో పనిచేస్తూ, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి విశేష సేవలందించారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా అవకాశం కల్పించింది. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కట్టా శేఖర్ గారు, రంగారావు గారుతో పాటు ఎర్రుపాలెం మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు. మదన్మోహన్ రెడ్డి, ఎం. బాబూరావు అభినందించారు.

## మహాలక్ష్మి అలంకారంలో వాసవి మాత.సుహాసినులకు విద్యా సామగ్రి పంపిణీ.





మధిర అక్టోబర్ 17 ప్రభాతవా ర్త

మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాలక్ష్మి అలంకారంలో వాసవి మాత భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీనివాసుల శేషాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించగా, అనంతరం సుహాసినులకు విద్యా సామగ్రిని అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున ఆర్యవైశ్య కుటుంబాలు హోమంలో పాల్గొన్నారు. మహాలక్ష్మి అలంకారంలో కొలువుదీరిన వాసవి మాతను దర్శించుకునేందుకు భక్తులు, ఆర్యవైశ్యులు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మధిరలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్.

మధిర అక్టోబర్ 17 ప్రభాతవార్త

మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చాలా రామకృష్ణ గడ్డం శ్రీనివాస్ కొంక రమేష్ ములకలపల్లి మోహన్ రావు మాట్లాడుతూ ప్రాణాంతకంగా మారుతున్న క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ముందస్తు ప్రమాదాలను ప్రాణాపాయ పరిస్థితులను నిలువరించాలని లక్ష్యంతో ఈ క్యాంపులను సామాజిక దృక్పథంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ అంటేనే భయాందోళన గురవడం పరిపాటిగా మారిందని వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే, సకాలంలో సరైన చికిత్స తీసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ, ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించేందుకు రిక్రియేషన్ క్లబ్ ముందుకు రావడం జరిగిందన్నారు . ముఖ్యంగా మహిళల్లో వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు ఇతర క్యాన్సర్లను ముందస్తుగా గుర్తించేందుకు వైద్య పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయి. ఎలాంటి అనుమానాస్పద లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజలకు స్క్రీనింగ్ క్యాంప్ ని ఏర్పాటు చేశామని. మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వాసంశెట్టి అన సూర్యమ్మకు ఘన నివాళులు

మధిర అక్టోబర్ 17 ప్రభాతవార్త

ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కు కన్వీనర్ వాసంశెట్టి కోటేశ్వరరావు తల్లి అనసూయమ్మకు ప్రముఖులు నివాళులర్పించారు. శనివారం మండల పరిధిలోని దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో జరిగిన దశ దినకర్మలకు మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్ మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు వైరా ఏసిపి సాదుల సారంగపాణి తో పాటు నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# ఎమ్మెల్సీఎన్నికప్రతిష్టాత్మంగా తీసుకోవాలి

## నియోజకవర్గ సమావేశంలో ఎంపీ రఘురాంరెడ్డి







**సత్తుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త**

ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల పట్ట భద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు విషయంలో ప్రతిష్టాత్మంగా తీసుకొని కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి రామిరెడ్డి సర్వోత్తమ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించే దిశగా అందరూ కృషి చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఆర్ రఘురాంరెడ్డి నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గస్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీ హాజరై పైవిధంగా అన్నారు. వచ్చే నెల ఆరవ తేదీ వరకు గ్రాడ్యుయేట్స్ పూర్తయిన అభ్యర్థులను ఓటర్లుగా నమోదు చేయడానికి ప్రభుత్వం గడువు ఇచ్చినందున బాధ్యతగా తీసుకొని అట్టిగ్రాడ్యుయేట్స్ వ్యక్తులను ఓటర్గా నమోదు చేయించాలని ఎంపీ రఘురాం రెడ్డి కోరారు. కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపిక చేసిన ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో మెజార్టీ ఓట్లతో గెలిపించే విధంగా ఇప్పటినుంచి ప్రతి ఇంట్లో ఇద్దరు,ముగ్గురు, గ్రాడ్యుయేట్స్ పూర్తి అయిన వారు ఉన్నారని అట్టివారి నీ ఓటర్ల గా పెద్ద ఎత్తున చేర్పించి వాళ్ళందరి తో ఓటింగ్ చేయించుకునే బాధ్యత ప్రతి కార్యకర్త నాయకుడు ప్రజాప్రతినిధులు శ్రద్ధ తీసుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయ నందు కోరారు. ఇందిరమ్మ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ రెడ్డి గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. గత పదేళ్ల కాలంలో చేయని పనులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండున్నర సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసి చూపించారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ అన్నారు. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల తరఫున పోటీ చేస్తున్న ఆర్ సర్వోత్తమ రెడ్డిని మూడుజిల్లాల్లోని34నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల్లో ఈనియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మెజార్టీ ఓట్లతో గెలిపించాలనిఈసందర్భంగా డాక్టర్ దయానంద్ కోరారు. నిరుపేదలకు సొంత ఇల్లు నిర్మించాలని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములను సర్వే జపించి అట్టి భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని త్వరలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందించిఇందిరమ్మ ఇల్లు నిర్మించినట్లు డాక్టర్ దయానంద తెలిపారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 1000 మంది నిరుపేదలకు ఇళ్లపట్టాలి ఇచ్చేందుకు ప్రభుత్వ స్థలాన్ని స్వాధీ నం చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయాన ంద్ తెలిపారు. కాం గ్రెస్ కార్యకర్తలు పాత కొత్త అనే బేధం లేకుండా అంద రూ కలిసిక ట్టుగా పనిచేసి గతంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకి మెజార్టీ ఓట్లు చేసినట్లు, ఈసారి జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా భారీ మెజార్టీతో సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలని మాజీఎమ్మెల్సీ బాలసానిలక్ష్మీ ్మనారాయణ కార్యకర్తలను నాయకులను కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు సోమిరెడ్డి, దామెర రమేష్, మండల, పట్టణ, అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాది చెన్నారావు, ఏంసూరు మండల అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, తోట సుజలా రాణి, విరువాడ అపర్ణ నాగభూషణం, తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాష, నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.



# అమ్మవారి సేవలో అన్నదానం మహాపవిత్రం

## పాల్వంచలో పలు ఉత్సవ మండపాలను సందర్శించిన కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్,అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

పేదల ఆకలి తీర్చే అన్నదానం ఎంతో పవిత్రమైనదని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. బొల్లోరిగూడెంలోని శ్రీలలితా కామేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం, గట్టాయిగూడెంలోని విద్యుత్ ఉద్యోగుల కాలనీ, శివనగర్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ దుర్గాసేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను సందర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు భక్తులతో కలిసి అన్నదానంలో పాల్గొన్నారు. అమ్మవారి సేవలో అన్నదానం నిర్వహించడం ఎంతో విశేషమని, ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి సుఖసంతోషాలతో ఉండాలని కొత్వాల ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి ్మ, కొత్వాల విమలాదేవి, నాయకులు మహిపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్, శివలెంక అశ్విన్ కుమార్, గంధం పట్టాభిరామారావు, సంతోష్ రెడ్డి (బబ్లూ), వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా అభిమానులంతా ఏకతాటిపైకి రావాలి

## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్‌కు మద్దతుగా నిలవాలి

## మెగా యూత్ ఫోర్స్ జాయింట్ కన్వీనర్ కాస రాజు పిలుపు

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**



ఖమ్మం–వరంగల్–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాస్‌కు మద్దతుగా మెగా అభిమానులంతా సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర మెగా యూత్ ఫోర్స్ జాయింట్ కన్వీనర్ కాస రాజు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లోని మెగా అభిమానులు, జనసేన శ్రేణులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు.అలాగే డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6 చివరి గడువు కావడంతో అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు ప్రక్రియలో సందేహాలు లేదా సహాయం అవసరమైన వారు 8978113833 నంబర్‌లో సంప్రదించాలని కాస రాజు తెలిపారు.

# బేతంపూడిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**రుద్రంపూర్ అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష ్యంతో బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ వాంకుడోత్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. రుద్రంపూర్‌కు చెందిన రాజ్ మొహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పాషా జునైద్ సహకారంతో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యుల బృందం గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ శిబిరం నిర్వహణలో సర్పంచ్ శ్రీకాంత్ కృషిని, వైద్యుల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిబ్బంది కె. దేవేందర్, అనిల్‌తో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే విద్యుత్ సమస్య పరిష్కారం

## ఎస్ఈ మహేందర్ ప్రత్యేక చొరవ

## రైతుల హర్షం

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**

రైతుల విద్యుత్ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి 24 గంటల్లో పరిష్కారం చూపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల రూరల్ పరిధిలోని రంగాపురం గ్రామపంచాయతీ 7, 8వ వార్డుల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పంటలకు నీరందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ మహేందర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎస్ఈ వెంటనే పాల్వంచ డివిజనల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు కూలిపోయిన స్తంభం స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి 24 గంటల్లోనే వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఎస్ఈ మహేందర్‌కు, పాల్వంచ డివిజనల్ అధికారులకు రంగాపురం రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలపై అధికారులు ఇదే విధంగా తక్షణమే స్పందించాలని వారు కోరారు.



# భూ సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ)

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 17)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన భూభారతి భూసర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే ప్రక్రియను జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కేసి వేణుగోపాల్ దుమ్ముగూడెం మండలంలో శనివారం పర్యటించి సర్వేన పరిశీలించారు మండల పరిధిలోని అడివిరామవరం గ్రామంలో జరుగుతున్న భూ సర్వేను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలను సలహాలను అందించారు సర్వే జరుగుతున్న తీరును గ్రామ ప్రజలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సర్వేయర్లు పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

**ఆధార్ కేంద్రం పరిశీలన**



దుమ్ముగూడెం సర్ఫ్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ సందర్శించి పరిశీలించారు గత పది పదిహేను రోజులుగా ఆధార్ కేంద్రం మూతపడడంతో వివరాలను అడిగి తెలుసుకున్నారు సెంటర్ ను సరిగా నడపకపోవడంతో స్టేట్ ఇన్చార్జి ఐడి ను బ్లాక్ చేసినట్లు తహసిల్దార్ కి తెలిపారు దీంతో సెంటర్లో ఉన్న పరికరాలను స్వాధీనం చేసుకొని వేరే వారికి ఆధార్ కేంద్రాన్ని అప్పజెప్పాల్సిందిగా తాసిల్దార్ ఆదేశించారు అనంతరం విద్యా వనరుల కేంద్రం వద్ద ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న ఎం బి ఓ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

# అంగన్వాడీ టీచర్ ఎంపికల్లో.. రాజకీయ జోక్యం..!!

**అమ్మ అధికారం, సిబ్బంది తీరుపై**
**దరఖాసుదారుల అసంతృప్తి**
**టీచరుకు రూ. 2 నుండి రూ. 3**
**లక్షలు, ఆయాకు లక్ష డిమాండ్..**
**పైకం చెల్లించిన**
**వారి పేర్లు ఖరారు..??**
**ఎంపికల్లో నిబంధనలకు నీళ్లు...?**
**చక్రం తిప్పుతున్న స్థానిక**
**ప్రజాప్రతినిధులు..**




**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

సంతలో మేకలు మందల్లా, అంగన్వాడీ టీచర్,ఆయా పోస్టులు మారాయని దరఖాస్తు దారులు వాపోతున్నారు. ఎంపికలు పారదర్శకంగా నిబంధనల ప్రకారం ఎంపిక చేస్తామంటూ ఎంపికలను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షి స్తారని అని చెప్తున్నప్పటికీ స్థానికంగా అధికారులు మాత్రం నిబంధనలకు నీళ్లు వదిలి స్థానిక ప్రజాప్రతినిదుల ఒత్తిడికి తలోగ్గి ఎంపికలు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లందు సిడిపిఓ కార్యాలయం సిబ్బంది పనితీరుపై పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రత్యక్షంగా బహిరంగంగా వారి పనితీరును ప్రశ్నిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వారికి అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేశారు అని ఇందులో స్థానిక సిడిపిఓ వ్యవహార శైలిపై అనేక అనుమానాలను ఎత్తిచూపుతున్నారు. దరఖాస్తుదారులు నేరుగా ప్రెస్ మీట్ లు పెట్టడం అధికారులకు ఫిర్యాదు చేయడం వంటివి చూస్తుంటే ఎంపికల్లో అవకతవకలు జరిగాయేమో నన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో మొత్తం 80 పోస్టులు ఖాళీగా ఉండగా ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 5 టిచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ పోస్టులకు ఆయా ప్రాంతాలకు కేటాయించి కులాల వారీగా ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ విడుదల చేశారు.ఈ నిబంధనలను పాటించకుండా ప్రాథమిక ఎంపిక లిస్టులో ఇతర కులాలకు చెందిన వారి పేర్లను అర్హులుగా గుర్తించినట్లు సమాచారం.

**పోస్ట్ ను బట్టి డిమాండ్...**

టీచర్ పోస్టుకు రూ 2లక్షల నుండి రూ 3 లక్షలు ఆయా పోస్ట్ కి రూ,లక్ష అంటూ ప్రజా ప్రతినిధులు పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో బెరసారాలు ఆడుతున్నారు. అంగన్వాడీ పోస్టులు ఖాళీగా ఉన్న ఆయా ప్రాంతాల పరిధిలో ఉన్న ప్రజాప్రతినిధులు నేరుగా ఫోన్ల ద్వారా దరఖాస్తుదారులతో బేరసారాలు ఆడుతూ డిమాండ్ చేస్తున్నారట. ఐసిడిఎస్ అధికారులు విడుదల చేసిన నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్నప్పటికీ తాము సూచించిన అభ్యర్థులకే ఎంపిక నిర్వహిస్తారు అంటూ దరఖాస్తుదారులను తప్పుతోవ పట్టిస్తున్నారు.

**నిబంధనలకు నీళ్లు... ఎంపికపై అనుమానాలు...**

ఎంపికల విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనలకు స్థానికంగా స్క్రూట్ని చేసి ప్రాథమిక లిస్ట్ ఎంపిక చేసే సమయంలో అధికారులు నిబంధనలు పాటించడం లేదని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. కొన్ని సెంటర్లు నిబంధనల ప్రకారం క్యాస్ట్ రిజర్వేషన్ పాటించకుండా ఇతర కేటగిరీలకు చెందిన వారిని ప్రాథమిక ఎంపిక లిస్టులో అర్హులుగా ప్రకటించారనిచెబోతున్నారు. దరఖాస్తు సమయంలో అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలను జత చేసినప్పటికీ స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధుల ఒత్తిడితో కొందరి దరఖాస్తులకున్న ధ్రువీకరణ పత్రాలను తొలగించివేసి అనర్హులుగా గుర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఏ కేటగిరి వారి కైతే కేటాయించారో ఆ పోస్టులను వారితో మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది అలా కాకుండా అసలు అర్హతలేని వారిని ఎంపికల జాబితాలో అర్హులుగా ప్రకటించడం చూస్తుంటే ప్రజాప్రతినిధులతో పాటు సంబంధిత అధికారులు సైతం కుమ్మక్కైనట్టు అర్థమవుతుంది. ప్రభుత్వం సూచించిన నిబంధనలకు నీళ్లు వదిలి బేరసారాలు చేస్తున్న ప్రజాప్రతినిధులతో ఎంపికలు నిర్వహించే సిబ్బంది అధికారులు చేతులు కలిపి ఉంటారేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**అభ్యర్థుల వివరాలు పూర్తిగా బహిర్గతం చేయాలి...**

తాము ఎక్కడైతే దరఖాస్తు చేసుకున్నామో ఆ సెంటర్ పరిధిలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ఎంత మంది తిరస్కరణ గురయ్యారు ఏ నిబంధనల ప్రకారం తిరస్కరించారు ఎంపికైన అభ్యర్థులకు అర్హత ఏంటి మెరిట్ లిస్టును పూర్తిగా బహిర్గతం చేసి వారి తిరస్కరణకు గురైన వారికి గల అనార్హత ఏంటి అనేది ప్రకటించాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల ప్రకారం అన్ని సక్రమంగా ఉన్న కొన్ని సెంటర్లలో స్థానిక ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు దరఖాస్తులను తిరస్కరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**భారీ బతుకమ్మల తో ప్రత్యేక ఆకర్షణ**
**మహిళా ఉద్యోగుల కోలాటాలు,**
**నృత్యాలతో సందడిగా మారిన**
**యూనియన్ కార్యాలయం**
**వెన్న ముద్దల బతుకమ్మ సందర్భంగా**
**భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి పూజలు**
**సంప్రదాయబద్ధంగా ప్రత్యేక నైవేద్యాలు**

**ఖమ్మం, అక్టోబర్ 17, ప్రభాత వార్త :**

ఆడబిడ్డల ఆత్మగౌరవ ప్రతీకగా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటుతూ టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా యూనియన్ కార్యాలయంలో ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి పూజలు నిర్వహించారు. ముందుగా పసుపు, కుంకుమ, వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో అమ్మవారిని అలంకరించి, దీపారాధన చేశారు. వెన్న ముద్దల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.

మహిళా ఉద్యోగులు తమ ఇళ్లలో సంప్రదాయబద్ధంగా పేర్చిన బతుకమ్మలను యూనియన్ కార్యాలయానికి తీసుకొచ్చి కొలువుదీర్చారు. పూలతో అందంగా పేర్చిన భారీ బతుకమ్మలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, నృత్యాలతో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా సంబురాల్లో పాల్గొన్నారు. జానపద గీతాలు, పూల పరిమళాలు, ఆటపాటలతో యూనియన్ కార్యాలయం పండుగ శోభను సంతరించుకుంది. వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడంతో కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో కోలాహలంగా సాగింది. వెజిటేబుల్ మార్కెట్ మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిసింది. వేడుకల ప్రారంభ సమయంలో ప్రకృతి దీవెనన్నట్లుగా చిరుజల్లులు పులకరింపజేశాయి. వేడుకలకు హాజరైన వారికి నిర్వాహకులు అల్పాహార ఏర్పాట్లు చేశారు.

**బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల**
**ఆత్మగౌరవానికి, ప్రకృతితో అనుబంధానికి ప్రతీక:**
**గుంటుపల్లి శ్రీనివాసరావు**

టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, ప్రకృతితో మనకున్న విడదీయలేని అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ మన ప్రాంత ప్రత్యేకతను, పల్లె జీవన వైభవాన్ని, పూలతో ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిచెబుతుందని అన్నారు. పూలను పూజిస్తూ గౌరీదేవిని ఆరాధించడం ద్వారా ప్రకృతి పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేయడమే కాకుండా, కుటుంబాల్లో సుఖసంతోషాలు, సమాజంలో ఐక్యత, ప్రజల జీవితాల్లో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని మహిళలు ఆకాంక్షి స్తారని తెలిపారు. ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం తెలంగాణ సంప్రదాయాల్లో విశిష్టమైన భాగమని, ఈ సందర్భంగా మహిళలు పసుపు, కుంకుమ, పుష్పాలతో గౌరీదేవిని పూజించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలకు నిదర్శనమని అన్నారు. ఆధునిక జీవనశైలిలో ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో నిరంతరం బిజీగా ఉండే మహిళా ఉద్యోగులు ఇలాంటి పండుగల ద్వారా తమ సంస్కృతి, సంప్రదాయాలను



గుర్తుచేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, సహోద్యోగులతో ఆత్మీయంగా గడపడం ఆనందదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మన పండుగల విశిష్టతను యువతకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, పాడిపంటల సమృద్ధిని తీసుకురావాలని, మహిళలందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.

**ఉద్యోగుల ఐక్యతకు సాంస్కృతిక వేడుకలు**
**దోహదం: కొణిదెన శ్రీనివాస్**

టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, కుటుంబ అనుబంధాలకు, సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంప్రదాయాల పట్ల ఉన్న మమకారాన్ని చాటడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారిలో సోదరభావం, ఆత్మీయతను పెంపొందించేందుకు యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఏటా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా నాయకులు, ఉద్యోగులు, మహిళా విభాగం సమన్వయంతో కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు.

**మహిళా ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపిన**
**బతుకమ్మ: జి.మృదుల**

టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా మహిళా విభాగం కన్వీనర్ జి.మృదుల మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగ, కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహించే మహిళలకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసాన్ని, నూతనోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. మహిళా ఉద్యోగులంతా ఐక్యతతో ముందుకు సాగుతూ ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షి ంచారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఆత్మీయతను, ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వేడుకల నిర్వహణకు సహకరించిన యూనియన్ నాయకులు, ఉద్యోగులు, మహిళా ప్రతినిధులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,. టీజీవోస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, అసోసియేటెడ్ అధ్యక్షులు మల్లెల రవీంద్ర ప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, అసోసియేట్ అధ్యక్షుడు కొమరగిరి దుర్గాప్రసాద్, శేషు ప్రసాద్, టీఎన్జీవోస్ ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, అస్లాం ఖాన్, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, భూస చంద్రశేఖర్, హరికృష్ణ కోణార్, నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి, డ్రైవర్ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, మహిళా ఉద్యోగ ప్రతినిధులు లలిత కుమారి, రాధికా రెడ్డి, ఎన్. విజయ, కోమలి, సుబ్బమ్మ, టీఎన్జీవోస్ నాయకులు గుర్రం శ్రీనివాసరావు, మెట్టు వీరయ్య, ప్రసాద్, విజయ్, ఏ.సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వరరావు, రవి, అంజమ్మ, నరేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం .

**ఇందిరమ్మ ఇళ్ల ఇసుకను అడ్డుపడకూడొద్దు.**

**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 17.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుకను తరలించే విషయంలో అధికారులు పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. మండల కేంద్రం పినపాక తాసిల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన రేషన్ లబ్ధిదారుల స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలు తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకునేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం తీసుకెళ్లే ఇసుకను అధికారులు అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే సూచించారు. పేద కుటుంబాలు ఇళ్ల నిర్మించుకునే సమయంలో ఇసుక రవాణాకు ఆటంకాలు కలిగిస్తే నిర్మాణ పనులు ఆగిపోతాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలింపును అడ్డుకుని లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ల మంజూరు చేసి, వారి సొంత ఇంటి కలను సాకారం చేయాలని ప్రయత్నిస్తుంటే క్షేత్రస్థాయిలో అధికారులు అడ్డంకులు సృష్టించడం తగదని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు సహకరించాలని సూచించారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిదంగా మరో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, త్వరలోనే



లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇల్లు కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టే సమయంలో అవసరమైన సహకారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, పథకాల అమలులో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సరఫరా గృహ జ్యోతి పథకంలో 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ పెన్షన్లు మహిళా సంఘాలకు రుణాలు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు అరులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా బియ్యం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని కారణంగా రైతులు ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా లోటు జరుగుతున్న నేపథ్యంలో రైతులు నీటి ఆధారద్య పంటలు వేయకూడదని సూచించారు. అదేవిధంగా ప్రజలు త్రాగునీటి



సమస్య భవిష్యత్తులో తలెత్తకుండా నీటిని పొదుపుగా వాడాలని కోరారు. సమావేశంలో పలువురు సర్పంచులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో తమ గ్రామపంచాయతీలలో ఎన్నో ఎండ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం దక్కిందని అందుకు తమ గ్రామపంచాయతీ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా పంచాయతీలలో తాగునీటి సమస్య రహదారుల సమస్య స్థానిక పాఠశాలలో చుట్టూ ప్రహరీ గోడల సమస్యలను పరిష్కరించుకోగలిగామని అన్నారు. అనంతరం స్థానిక ప్రజల నుంచి పలు సమస్యలపై దరఖాస్తులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వీకరించారు. జర్నలిస్టులకు ఇల్లు ఇంటి స్థలాలు ఇప్పించే నేపథ్యంలో స్థానిక జర్నలిస్టులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి తమకు ఇంటి స్థలాలు, ఇల్లు ఇప్పించాలని వినతిపత్రం అందజేయగా స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు పిలిపించి జర్నలిస్టు మిత్రుల సమస్యను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచులు ఉప సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేషన్ కార్డుల లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు.




## మణుగూరు ఏరియా ఆసుపత్రికి కాయకల్ప అవార్డు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17:



కాయకల్ప అంచనా కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఆసుపత్రి తొలి ప్రయత్నంలోనే రాష్ట్రస్థాయి అవార్డు సాధించడం చారిత్రాత్మక ఘనత అని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ అసెంబ్లీ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రామకృష్ణ, మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ముత్తేనాని గౌరీ ప్రసాద్, నర్సింగ్ సిబ్బంది ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పరిశుభ్రత, పారిశుద్ధం, నాణ్యమైన సేవలతో ఆసుపత్రికి రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చిన సిబ్బంది అంకితభావం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు స్కాలర్ షిప్ పంపిణీ



మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17:

పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో తెలంగాణ కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య సహకారంతో మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం కమ్మ సామాజిక వర్గానికి చెందిన 8 మంది పేద విద్యార్థులకు రూ.90 వేల విలువైన ఉపకార వేతన చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులు విద్యకు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని సంఘం ప్రతినిధులు తెలిపారు. విద్య వ్యక్తిగత అభివృద్ధితో పాటు సామాజిక అభ్యున్నతికి పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులకు సకాలంలో అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ కమ్మవారి సేవా సంఘాల సమాఖ్యకు, రాష్ట్ర అధ్యక్షులు నేరెలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీకి మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహాజన సేవా సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి వెంకట రాంబాబు, ప్రధాన కార్యదర్శి తోటకూరి సతీశ్ కుమార్, కోశాధికారి మానుకొండ ఉమాకర్, దండా రాధాకృష్ణ, పుచ్చకాయల శంకర్, పోశం భాస్కర్, యలమాటి పూర్ణ, కరివేద వెంకటేశ్వర రావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17:

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్లో పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా శేషగిరి నగర్ హనుమాన్ టెంపుల్ వద్ద రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఇందులో రూ.10 లక్షలతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్, రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు అంకితం చేశారు. శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలకు ఈ ఫంక్షన్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని, నూతన సీసీ రోడ్డుతో రాకపోకల సమస్య తీరుతుందని ఆయన అన్నారు. తొలుత శేషగిరినగర్ లో పర్యటించిన ఎమ్మెల్యేపాయం



పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, మురుగునీరు రోడ్లపై నిలవకుండా డ్రైనేజీలను శుభ్రం చేయించాలని



సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , మున్సిపాలిటీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆధునిక సౌకర్యాలతో వినియోగదారులకు మెరుగైన సేవలు

ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్లో నూతన పంపుల ప్రారంభం.

అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 17:

ఆధునిక సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తూ వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ డీలర్ కొమ్మువరపు హారిక, శివకామేశ్వరి గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. మొండికుంట గ్రామంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇంధన పంపులను శనివారం



ప్రారంభించారు. నూతన పంపుల అందు బాటు లోకి రావడంతో వాహన దారులకు ఇంధ నం నింపుకునే ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. పెట్రోల్ బంక్కు వచ్చే ప్రతి వినియోగ దారుడికి సౌకర్యవంతమైన సేవలు అందించడంతో పాటు నాణ్యత, విశ్వసనీయతకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వినియోగదారుల కు భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందుబా టులోకి తీసుకువచ్చేందుకు కృషిచేస్తామని వెల్లడించారు.

## ఎట్టకేలకు స్పందించిన ఆర్ అండ్ బీ అధికారులు.

ప్రధాన రహదారిపై గుంతల పూడ్చివేత. వాహనదారులకు ఊరట

అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 17:

అశ్వాపురం మండలంలోని మణుగూరు - కొత్తగూడెం ప్రధాన రహదారిపై పలు చోట్ల ఏర్పడిన గుంతల సమస్యపై ఎట్టకేలకు ఆర్ అండ్ బీ అధికారులు స్పందించారు. రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ముందుగా సీతారామ పురం గ్రామం వద్ద గల వాటిని పూడ్చివేసే పనులు చేపట్టారు. గుంతలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో వచ్చిన వార్త కథనాలు, ఫిర్యాదులు, ఆందోళనల నేపథ్యంలో



అధికారులు మర మ్మతు చర్యలు చేప ట్టారు. ప్రధాన రహ దారిపై గుంతలు పూడ్చివేయడంతో వాహనదారులు కొంత ఊరట చెందారు. అయితే రహదారిపై మళ్లీ గుంతలు ఏర్పడకుండా నాణ్యమైన మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల పూర్తిస్థాయి రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు రహదారుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం“ పూల పండగ“

### ఇల్లందు తహసిల్దార్ ఖాసీం

**ఇల్లందు ,అక్టోబర్ 17, ప్రభాతవార్త :**

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఇల్లందు తహసీల్దార్ ఖాసీంషా అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ,





రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా అలంకరించి, గౌరమ్మను పూజిస్తూ మహిళలు పాటలు పాడుతూ, ఆటలాడుతూ సంబరాలు జరుపుకోవడం మన సంస్కృతిలో భాగమని తెలిపారు. ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటిచెప్పడంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను బతుకమ్మ పండుగ తెలియజేస్తుందని వివరించారు. తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో ఇష్టంగా జరుపుకునే ఈ పండుగ మహిళల ఐక్యతకు, ఆత్మీయతకు, కుటుంబ బంధాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. కులమతాలకు అతీతంగా మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం సామాజిక ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలోనూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత బతుకమ్మ పండుగ విశిష్టతను తెలుసుకొని, మన పూర్వీకులు అందించిన ఆచార వ్యవహారాలను గౌరవించాలని సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా సహజసిద్ధమైన పూలతో బతుకమ్మను పేర్చి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం, ఆత్మీయత, ఐక్యతకు చిహ్నమని తహసీల్దార్ ఖాసీంషా



పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ, మహిళల గౌరవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ బాషా, జిపిఓలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రోర్జరీ సంతకంతో కుటుంబ సభ్యుల సర్టిఫికెట్

### ఏపీ కేంద్రమంత్రి పిఏ పేరుతో అధికారులకు ఫోన్లు

### కేసు నమోదు చేసిన పోలీసులు

**మధిర అక్టోబర్ 17 ప్రభాతవార్త**

చనిపోయిన పెన్షనర్ కు కోడలైన ఆమె కూతురుగా పేర్కొంటూ నకిలీ కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ పొంది నిధులు డ్రా చేసిన సంఘటనపై మధిర పట్టణ పోలీసులు శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మధిర పట్టణానికి చెందిన నల్లగట్ల సీతారామయ్య(80) గత ఏడాది మే నెలలో మృతి చెందారు. ఈయనకు సంబంధించి ఆయన పెద్ద కోడలైన త్రివేణినీ సీతారామయ్య కూతురుగా పేర్కొంటూ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం తప్పుడు ఆధారాలతో ధ్రువీకరణ పత్రాన్ని ఈమె తాసిల్దార్ కార్యాలయం నుండి పొందారు. ఇందుకు వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అధికార పార్టీ ఎంపీ పేరును కూడా ప్రస్తావిస్తూ వీరి వద్దనే ఉన్న ఓ ఫోన్ నెంబర్ నుండి ఆర్డిఓ కు తాసిల్దార్ కు పదేపదే ఫోన్లు చేయించడం గమనించాల్సిన విషయం. ఇలా ధ్రువీకరణ పత్రాన్ని పొందేందుకు సీతారామయ్య కుమారుడైన నల్లగట్ల వెంకట సత్యప్రసాద్ ఆధార్ కార్డును ఆయన సంతకాన్ని ప్రోర్జరీ చేసి దరఖాస్తుకు అవసరమైన పత్రాలను జత చేసి అవసరమైన గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు సాక్షుల సంతకాలను చేయించి దరఖాస్తు చేయడం గమనించాల్సిన విషయం. పత్రం జారీ అయిన తర్వాత లీగల్ హెయిర్ గా మారిన త్రివేణి సీతారామయ్య బ్యాంకు ఖాతాలో నుండి రెండు విడతలుగా నగదును తీయడం జరిగినట్లు సమాచారం. ఇదిలా ఉండగా మృతి చెందిన సీతారామయ్య కు భార్య లేకపోవడంతో ఆయన ద్వారా వచ్చే పెన్షన్ ను పొందేందుకు మరోమారు అన్ మ్యారీడ్ సర్టిఫికెట్ కోసం నల్లగట్ల త్రివేణి దరఖాస్తు చేయడంతో విచారణ చేపట్టిన రెవెన్యూ యంత్రాంగం తప్పుడు దృవీకరణ పత్రాన్ని పొందినట్లు గుర్తించారు. దీంతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన వారిలో సభ్యులందరికీ అలాగే ధ్రువీకరిస్తూ సంతకాలు చేసిన గెజిటెడ్ నాన్ గెజిటెడ్ సాక్షులందరికీ తాసిల్దార్ నోటీసులు జారీ చేయడంతో విషయం బట్టబయలైంది. నోటీసులకు స్పందించిన దివంగత సీతారామయ్య కుమారుడు ఎన్ వి ఎస్ ప్రసాద్ తాను ఎటువంటి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కు దరఖాస్తు చేయలేదని తాసిల్దార్ కు వివరణ ఇస్తూ జరిగిన తప్పిదం పై విచారణ నిర్వహించి తప్పుడు దృవీకరణ పత్రం పొందిన నల్లగట్ల త్రివేణి దరఖాస్తులో సంతకాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్ వి ఎస్ ప్రసాద్ మధిర పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఇతను ఇచ్చిన ఫిర్యాదు పై మధిర పట్టణ సీఐ దోమల రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన సీతారామయ్య కు చెందిన బ్యాంకు నగదు పెన్షన్ కోసం తప్పుడు ఆలోచనలతో చేసిన నేరం తో ఎటువంటి సంబంధం లేకున్నా, ధ్రువీకరణ పత్రాలలో నమ్మకంతో సంతకాలు చేసిన అధికారులపై కూడా కేసు నమోదు కావడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# పాల పాటి సాంబయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

### మండలంలో పార్టీని బలపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది

**తల్లాడ అక్టోబర్ 17 ప్రభాతవా ర్త**

సీపీఎం పార్టీకి, పేద ప్రజల హక్కుల కోసం జరిగిన పోరాటాలకు పాలపాటి సాంబయ్య చేసిన సేవలు మండల ప్రజల హృద యాల్లో చిరస్మరణీయమని సీపీఎం జిల్లా నాయకులు కొనియాడారు. తల్లాడ మండలం అంజనాపురం గ్రామ శాఖ సీనియర్ సభ్యుడు పాలపాటి సాంబ్బయ్య సంస్మరణ సభను సీపీఎం మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు మాదినేని రమేష్ తాతా భాస్కరరావు బొంతు రాంబాబు మాట్లాడుతూ. పాలపాటి సాంబయ్య కుటుంబం పార్టీ అభివృద్ధికి,




గ్రామంలో పార్టీని నిలబెట్టడానికి ఎనలేని కృషి చేసిందని గుర్తుచేశారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అచంచలమైన విశ్వాసంతో, ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీని వీడకుండా ప్రజా ఉద్యమాల్లో సాంబయ్య చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సంస్మరణ సభలో సీపీఎం సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, మాచర్ల భారతి, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్య నారాయణ, మారంపూడి పాండురంగారావు, చలమల్ల విటల్‌రావు, రావుల రాజాబాబు, కోలకపోగు సర్వేశ్వరరావు, సాయిని ప్రకాష్‌రావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, కళ్యాణపు కృష్ణయ్య, పులి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సహస్ర పుష్పార్చన సామూహిక కుంకుమ పూజ...





**ఇల్లందుఅర్బన్,అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

24 ఏరియాలో ఏర్పాటుచేసిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఇది ఇలా ఉండగా శుక్రవారం రాత్రి అమ్మవారికి మహా సహస్ర పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజారి ఉదయ భాస్కర్ నేతృత్వంలో ఆయన బృందం ఆద్యాంతం సహస్ర పుష్పార్చన వేద తలను మంత్రాలపన చేశారు.

## లింగయ్యకు న్యూడెమోక్రసీ నాయకుల నివాళి

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



అనారోగ్యంతో మృతి చెందిన న్యూడెమోక్రసీ ఇందిరానగర్ సీనియర్ నాయకుడు కామ్రేడ్ పశువుల లింగయ్య భౌతికకాయానికి శనివారం న్యూడెమోక్రసీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్మిక హక్కుల కోసం, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం లింగయ్య చేసిన పోరాటాలు మరువలేనివని పేర్కొన్నారు. బీబీఆర్ మిల్లులో పనిచేస్తూ ఐఎఫ్‌టీయూ సంఘంలో చేరి కార్మిక హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఇందిరానగర్ ప్రాంత ప్రజా సమస్యలపై పోరాడటంతో పాటు మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని జైలు జీవితం గడిపారని తెలిపారు. ఆయన మరణం ప్రజా ఉద్యమానికి తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్, నాయకులు కొక్కు సారంగపాణి, ఎండీ రాసుద్దిన్, రామిశెట్టి నరసింహారావు, లత, నాగమణి, మోహన్‌రావు, బొగ్గారపు రాజు, రేసు అంజయ్య పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల ఖాతాల్లో లాభాల వాటా జమ చేయాలి

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటాను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని



ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (పీఎస్‌సీడబ్ల్యూయూ- టీయూసీఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఇల్లందు ఎస్ఓటు జీఎం జాకీర్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకుబ్ షావలి, జిల్లా సహాయక కార్యదర్శి బానోతు రామ్‌సింగ్ మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం ప్రకటించిన రూ.5 వేల లాభాల వాటాను కాంట్రాక్టర్లు కార్మికుల ఖాతాల్లో జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్టీ సమస్యను సాకుగా చూపుతూ చెల్లింపులు నిలిపివేశారని ఆరోపించారు. శాశ్వత కార్మికులకు బోనస్ చెల్లించినా, కాంట్రాక్టు కార్మికుల విషయంలో నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించి లాభాల వాటాను చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామ్ సింగ్, మేకల శీను తదితరులు పాల్గొన్నారు

## ధర్మయ్య జ్ఞాపకార్థం నాగుపల్లిలో నూతన షెడ్లు నిర్మాణం.



దమ్మపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగుపల్లి వద్ద నల్లి వారి గూడెం బస్ స్టాప్ వద్ద కొలువుదీరిన అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో భక్తులు కొరకు చీకటి ధర్మయ్య కుటుంబ సభ్యులు నూతన షెడ్లు నిర్మాణం చేశారు. ఈ నూతన షెడ్లను ధర్మయ్య కుటుంబ సభ్యులు శనివారం ప్రారంభించారు. చీకటి ధర్మయ్య ధర్మపత్ని వెంకట నరసమ్మ ఆశీస్సులతో గుడి స్థలము, నూతన షెడ్డు నిర్మాణం జరిగినది. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, కోటేశ్వరరావు, కొల్లి వెంకటేశ్వరరావు, పైడి వెంకటేశ్వరరావు తో పాటు నాగుపల్లి, నల్లి వారి గూడెం గ్రామ పెద్దలు చీకటి వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు గండుగులపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశం

దమ్మపేట, అక్టోబర్ 17,, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయం గండుగుల పల్లి లో నేడు నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశం జరుగుతుంది అని మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అశ్వరావుపేట నియోజక వర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఉమ్మడి ఖమ్మం లోక్ సభ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి హాజరు అవుతారని అంతేకాకుండా ఖమ్మంవరంగల్ నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి హాజరవుతున్నారు కావున దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట రూరల్ అక్టోబర్17 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం అశ్వరావుపేటలో పర్యటించారు. నూతనంగా ఏర్పాటు చేసిన మాధురి ఫైర్ వర్క్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జారె పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలచెరువు గ్రామానికి చెందిన కలపాల సోంసన్ అనే బాలుడు ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి ఇటీవల ప్రాణాలు కోల్పోయిన విషయం తెలుసుకుని బాలుడి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని బాలుడి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో సోషల్ మీడియా విభాగంలో పనిచేస్తున్న సీహెచ్ విజయ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మండలం అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు జిల్లా పిసిసి సభ్యులు తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, మున్సిపల్ కౌన్సిలర్ లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురువుపై ప్రేమతో.. ఘనంగా సన్మానం. కొమ్మవరపు కృష్ణయ్యకు పూర్వ విద్యార్థుల అభినందనలు



అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 17:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడి అవార్డు అందుకున్న మహబూబాబాద్ జిల్లా దాట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కొమ్మవరపు కృష్ణయ్యను మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమ గురువు రాష్ట్రస్థాయి అవార్డు అందుకోవడం గర్వకారణమని,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.గురువు సాధించిన ఈ ఘనత తమకెంతో ఆనందాన్నిస్తోందని హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రెడ్డి మహేష్ కుమార్,ఉపేందర్,చెంచల రాము,కమటం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలం లో విస్తృతంగా పర్యటించిన పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్

### క్షేత్రస్థాయిలో విబి జీ రాం జీ పనులు పర్యవేక్షణ



కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం లో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత, డిపిఓ వినోద్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీరామ్, కల్లూరు సబ్ డివిజన్ ఏపీ డి చలపతిరావు, డి ఎల్ పి ఓ లు రాంబాబు, విజయలక్ష్మి శనివారం ఆకస్మికంగా విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొమ్మినేపల్లి చెరువులో చేపట్టిన అభివృద్ధి పనులు, పొన్నెకల్లులో ఫారం పాండ్, ముచ్చర్లలో కమ్యూనిటీ సోక్ పిట్, మద్దులపల్లిలో డ్రైన్ సోక్ పిట్ లను పరిశీలించారు. ఆయా పంచాయతీల సర్పంచులు దారావత్ అనురాధ, జాటోత్ జాయ్ లూసి, పడిగ నాగమణి, ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు సామ మోహన్ రెడ్డి లతో కలసి ఆయా పనులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో డిప్యూటీ కమిషనర్ విద్యాలత మాట్లాడారు.ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలని, ప్రతి పొలంలో పంట కుంట నిర్మించాలని కోరారు. కమ్యూనిటీ సోక్ పిట్, డ్రైన్ సోక్ ఫిట్లను మరింత వేగవంతంగా నిర్మించాలని కోరారు.ఎల్ ని నో పరిస్థితుల దృష్ట్యా జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి 120 రోజులు పని కల్పించాలని కోరారు. చేతినిండా పని కల్పించి కడుపునిండా అన్నం పెట్టి ఆదుకోవాలని కోరారు. కూలీల ఆర్థిక పరిస్థితి, జీవనోపాధుల పెంపుదలకు కృషి చేయాలని కోరారు.విబి జీ రాం జీ పథకంలో పటిష్టంగా అమలు చేయాలని అధికారులను కోరారు. పథకంను కూలీలు,పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూలీలు చేసే శ్రమను బట్టే తగిన వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎంపీ ఓ వి వి ఎస్ శాస్త్రి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఈజిస్ టెక్నికల్ అసిస్టెంట్లు, జాస్తిపల్లి, పొన్నెకల్లు, ముచ్చర్ల, మద్దులపల్లి ఫీల్డ్ అసిస్టెంట్లు బత్తుల రాంబాబు, మాలోత్ రాజేష్, మంజుల, పడిగ ముత్తిలింగం పాల్గొన్నారు.






## దమ్మపేట కోర్టులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



దమ్మపేట రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని దమ్మపేట ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోర్టు న్యాయమూర్తి డా. బి. భవాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా బతుకమ్మను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి, న్యాయవాదులు, సిబ్బంది కలిసి పండుగను జరుపుకోవడంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలకమని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.

## మహాలఇ‌ఇ్మ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు .ఘనంగా వేంకటేశ్వర కళ్యాణం

దమ్మపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన మండపంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగాశనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ క్రమంలో 7వ రోజు అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి దేవి అలంకరణలలో దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు నిర్వహించారు. సామహిక లలిత సహస్ర పారాయణం వైభవోపేతంగా జరిపారు. చిన్నారులు పూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగాఅమ్మవారిని పలువురు దర్శించుకొని పూజలు చేశారు. సా మహిక కుంకుమ పూజలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సాయంత్రం బతుకమ్మ ఆటపాటలతో సందడి నెలకొంది.వేంకటేశ్వర స్వామి గానామృత బృందం ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవోపేతంగా నిర్వహిచారు భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని కళ్యాణం తిలకిచ్చారు. భక్తులకు అన్నదానం నిర్వహించగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీకార్యాలయంలో త్రాచుపాము కలకలం:

సత్తుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవా ర్త



మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామ పంచాయతీకార్యాలయంలో విషసర్పం శనివారం కలకలం సృష్టించింది. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) కూర్చున్న ప్రదేశానికి సమీపంలోకిప్రమాదకరమైన త్రాచుపాము వచ్చింది. దీనినిసకాలంలో గమనించిన కార్యదర్శి వెంటనే అప్రమత్తమై పక్కకు తప్పుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. విధుల్లో ఉన్న పంచాయతీ సెక్రటరీ తృటిలో ప్రాణా పాయం నుండి బయటపడ్డారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాలను కాపాడుకున్నారు.

# కపాస్ కిసాన్ యాప్ ద్వారానే పత్తి కొనుగోలు

## ప్రైవేట్ వ్యాపారులకు లైసెన్సు తప్పనిసరి జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్

కారేపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

రైతు పత్తి కొనుగోలు కోసం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) రూపొందించిన కపాస్ కిసాన్ యాప్ ద్వారానే ప్రతి కొనుగోలు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్ అన్నారు. ఇల్లందు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి ప్రియా కోటక్ జిన్నింగ్ మిల్ లో ఏర్పాటు చేయబోయే సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. పత్తిని నిల్వ చేసే గోదాము జిన్నింగ్ యంత్రాలను ఆయన పరిశీలించారు. సీసీ కొనుగోలు కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్



ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ అందించడానికి సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పత్తి క్వింటాకు ఏ గ్రేడ్‌కు మద్దతు ధర రూ.8,667 సాధారణ రకానికి రూ.8,267 కొనుగోలు చేయనుందన్నారు. సీసీఐ నిబంధనలకు అనుగుణంగా తేమశాతం 812 శాతం లోపు ఉండాలన్నారు. తేమ శాతం తగ్గే కొద్దీ ధర పెరుగుదల ఉంటుందన్నారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు కనీస మద్దతు ధర కింద పత్తిని సులభంగా విక్రయించవచ్చన్నారు. రైతుల నుండి పంట ఉత్పత్తుల కొనుగోలుదారులు తప్పనిసరిగా లైసెన్సు పొందాలని సూచించారు.

లైసెన్స్ లేని వ్యాపారులపై దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయదలిచిన వ్యాపారులు, మార్కెట్ కమిటీ నుండి లైసెన్స్ పొందిన తర్వాతనే ఉత్పత్తుల కొనుగోలు, నిల్వలు చేసుకోవాలని తెలిపారు. లైసెన్స్ లేకుండా పంట ఉత్పత్తులు కొనుగోలు చేసే వ్యాపారులపై తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు, పశువుల మార్కెట్ల చట్టం1966 ప్రకారం శిక్షార్హులన్నారు. లైసెన్స్ కోసం మార్కెట్ కమిటీ కార్యదర్శి సంప్రదించాలని కోరారు. సిసిఐ ద్వారా అమ్మకం చేరుకున్న రైతులు వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, 8897281111 సంప్రదించాలని కోరారు.

# రైతు సంఘం పోరాట ఫలితమే కరువు మండలం గా కామేపల్లి

కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

రైతు సంఘం పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కామేపల్లి మండలం ను కరువు ప్రాంతం గా ప్రకటించింది అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అన్నారు.శనివారం కామేపల్లి మండలం పింజరమడుగు,టేకుల తండా గ్రామాల్లో అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ ప్రచార కార్యక్రమం ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కామేపల్లి మండలం లో ఉన్న అన్ని చెరువులు,కుంటల క్రింద ఉన్న సాగు భూముల్లో వరి పంట కేవలం ఒక్క చెరువు ఆయకట్టు లోనే సాగు అయింది అని,పత్తి పంట



కూడా సకాలంలో వర్షాలు కురవక పోవడంతో దిగుబడులు తక్కువ వస్తున్నాయి అని, మరోవైపు ఎండలు పెరిగి పత్తి కాటా కూడా రావడం లేదు అని ఈ నేపథ్యంలో రైతు సంఘం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, జిల్లా అధికారులకు వినతి పత్రాలు సమర్పించి రైతులను ఆదుకోవాలని చెసిన కృషి ఫలితంగా కామేపల్లి మండలం కరువు మండలాల్లో జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అని అన్నారు. ఎకరాకు ఇరవై ఐదు వేల రూపాయలు పరిహారం రైతులకు అందించాలి అని డిమాండ్ చేశారు.అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి అని మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, కిన్నెర రామచంద్రయ్య, కాటనేని కృష్ణమూర్తి, ఇంజం వెంకటేశ్వరరావు, సత్యనారాయణ,కాటినేని వెంకటేశ్వరరావు,ఏపూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవేపై బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన లారీ

## ప్రమాదంలో ఇద్దరు మృతి ఐదుగురికి తీవ్ర గాయాలు

వైరా టౌన్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త)

వైరా మండలం సోమవారం గ్రామ సమీపంలోని టోల్ ప్లాజా దగ్గర్లో గ్రీన్ఫీల్డ్ హైవేపై భారీ రోడ్డు ప్రమాదం జరిగినది. తెల్లవారుజామున సుమారు రెండు గంటల సమయంలో దేవరపల్లి నుండి ఖమ్మం వైపుకు వెళుతున్న బొలెరో వాహనాన్ని వెనక నుండి ఢీ కొట్టిన లారీ నెంబర్, టి.ఎస్ 30 టి 5496 నెంబర్ గల లారీ డ్రైవర్లు టి నరేష్ నల్లగొండ జిల్లా రామన్నపేట మండలం వ్యక్తిగా గుర్తించిన



పోలీసులు. లారీని అతివేగంగా నిర్లక్ష్యంగా నడపడం వలన ఇదే మార్గంలో వెళుతున్నటువంటి బొలెరో వాహనం నెంబర్ టి.జి 08 టీ 9414 ఈ వాహనంలో డ్రైవర్ తో పాటు ఏడుగురు ప్రయాణిస్తున్నారు. వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని అతి బలంగా ఢీకొనడంతో సైడ్ ఉన్న రేలింగ్ కు తగలగా అది మరలా వచ్చి లారీకి ఢీకొనగా పల్టీ కొట్టిన బొలెరో వాహనం అందులోని ప్రయాణిస్తున్న, ఉపేందర్, మల్లేష్, అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. బొలెరో డ్రైవర్ నితిన్ అందులో ప్రయాణిస్తున్న ఒర్సు వెంకటేష్, ఒర్సు మల్లేష్, వెంకట్ రెడ్డి, సత్యం కి తీవ్ర గాయాలు కాగా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడ చేరుకొని క్షతగాత్రులను ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# ప్రజారోగ్య పరిరక్షణకు కమ్మ జన సేవా సమితి కృషి అభినందనీయం: మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

వైరా టౌన్ అక్టోబర్ 17 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కమ్మవారి కళ్యాణ మండపంలో వైరా కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి వైరా మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి హాజరై వైద్యులు, శిబిరానికి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి శిబిరంలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, అందిస్తున్న సేవల వివరాలను



అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైరా కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే చంద్రావతి పేర్కొన్నారు.




## అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

కారేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు యువతకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమని, సమాజ అభివృద్ధికి దోహదపడే నాయకులను ఎన్నుకోవడంలో పట్టభద్రులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకొని, రాబోయే ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత భాగస్వామ్యం కావాలని నర్సింగ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

కారేపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని రొట్టమాకిరేవు గ్రామానికి చెందిన బొర్రా అచ్చయ్య ఇటీవల మృతిచెందగా దశదినకర్మ శుక్రవారం జరగగా కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమలరావు నేతలు నివాళులర్పించారు. అచ్చయ్య కుమారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొర్రా స్వామిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, రేగులగూడెం సర్పంచ్ మోతే వీరస్వామి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, నూకల మోహన్‌రావు, వార్డు సభ్యులు ఇరప నరసింహారావు, గ్రామ పెద్దలు ఇరప బక్కయ్య, చెవుల భద్రయ్య, మద్దబోయిన కోటయ్య, వెంకట నరసయ్య, పాపారావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో శ్రీ ధనలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

ఏన్కూరు,అక్టోబర్ 17, ప్రభాత వార్త



ఏన్కూరులోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలోని మండపంలో శ్రీ విజయ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు రూ.4.లక్షల కరెన్సీ నోట్లతో ప్రత్యేక మాలలను ఏర్పా టు చేసి అమ్మవారిని..మండపాన్ని సుందరంగా అలంకరించారు.ఈ ప్రత్యేక అలంకరణ భక్తులను..చూపరుల ను విశేషంగా ఆకట్టుకుంది.శ్రీ ధనలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు రెండు చేతులతో పద్మాలను ధరించి..అభయ వరద హస్తాలతో భక్తులకు దర్శనమిచ్చారు.ఇరువైపులా గజరాజులు సేవలందిస్తున్నట్లుగా అమ్మవారి అలంకరణను తీ ర్చిదిద్దారు. సౌభాగ్యం..ఐశ్వర్యం..సంపదలను ప్రసాదించే ధనలక్ష్మి రూపంలో అమ్మవారి దర్శనం భక్తులను భక్తి పా రవశ్యంలో ముంచెత్తింది. అమ్మవారిని ఒక్కొక్క రోజు ఒక రూపంలో భక్తులకు దర్శనమిస్తుం ది.ప్రతిరోజు మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అమ్మవారికి అర్చకులు పూర్ణాలు నై వేద్యం సమర్పిస్తున్నారు.రాత్రి వేళలలో ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించి..అనం తరం బతుకమ్మలను నాగార్జునసాగర్ కాలువలో నిమజ్జనం చేశారు.ఈకార్యక్రమంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్స వ కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప జాతీయ అవార్డు

**రూ. లక్ష నగదు బహుమతి ప్రకటించిన వైద్య విధాన పరిషత్ - ప్రతి రోజూ 250 మందికి పైగా ఉచిత వైద్య సేవలు -**

**కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవా ర్త**

కల్లూరు వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ వైద్యశాల రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ సేవలు అందిస్తూ ప్రతిష్టాత్మక "కాయకల్ప" అవార్డును సొంతం చేసుకుంది. ఈ అవార్డుతో పాటు రూ. 1,00,000 (లక్ష రూపాయలు) నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అధికారులు ప్రకటించినట్లు ఆసుపత్రి అధికారి, ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ రంజిత్ తెలిపారు. పరిశ పరిశుభ్రత – నాణ్యమైన సేవలకు గుర్తింపు... 2024-25 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి అధికారుల బృందం ఆసుపత్రిలోని పలు విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఆసుపత్రి ప్రాంగణం, రోగుల బెడ్ల



పరిశుభ్రత, శానిటేషన్, మందుల నిల్వ విధానం, అగ్నిప్రమాద నివారణ జాగ్రత్తలు, సిబ్బంది పర్యవేక్షణ, ప్రయోగశాల (లాబ్) పరీక్షలు, రోగులకు అందించే భోజన వసతి మరియు రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులు తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీ పర్యవేక్షణే లక్ష్యంగా... ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ ఆసుపత్రికి ఈ పురస్కారం రావడం ఎంతో గర్వకారణం. రాబోయే 2027 జనవరిలో జరగబోయే కాయకల్ప కార్యక్రమంలో కూడా ప్రత్యేక బహుమతి సాధించడమే లక్ష్యంగా ప్రతిరోజూ పర్యవేక్షణ, పరిశీలనలు చేపడుతున్నాం. ప్రస్తుతం ఆసుపత్రిలో ప్రతిరోజూ దాదాపు 250 మందికి పైగా రోగులు వివిధ వ్యాధులకు చికిత్స పొందుతున్నారు" అని పేర్కొన్నారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, జనరల్ సర్జన్లతో పాటు బిపి, షుగర్, పాయిజన్ కేర్ వ్యాధులకు ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమిష్టి కృషికి లభించిన ఫలితం.... ఈ విజయం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్, సిబ్బంది అశోక్, నిఖిత, పర్యావరణ పరిరక్షణ బాధ్యులు రాధికలతో పాటు సిబ్బంది అందరి సమిష్టి కృషి వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. అభినందనల వెల్లువ.. కల్లూరు ప్రాంతీయ వైద్యశాలకు రాష్ట్ర స్థాయిలో అవార్డు రావడం పట్ల మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచులు, వివిధ శాఖల అధికారులు ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదివాసి పల్లెల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు..

**మహిళలతో ఆడి పాడిన ఎంపీ, ఎమ్మెల్యే లు...**

**సత్తుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రులు సందర్భంగా సత్తుపల్లి మండలంలోని రుద్రాక్ష పల్లి పంచాయతీలో ఆదివాసి పల్లెలైన కొమ్ముగూడెం, బాసారం, సత్యం పేట, రంగాపురం, గ్రామాల్లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా మహిళలునిర్వహించుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఆర్ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి



దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్విజయకుమార్లు శుక్రవారం రాత్రి హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. పై గిరిజన గ్రామాల్లో మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున హాజరై రంగు రంగుల పూలతో ఏర్పాటు చేసిన బతుకమ్మలను చుట్టూ పేర్చి వివిధ రకాల పాటలతో పాడుతూ కోలాటాలతో ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్లు మహిళలతో కలిసి ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ నాగేంద్రబాబు ,భూపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బత్తుల భరత్ కుమార్, వసంతరావు, గంప మధు, గాదే చెన్నారావు, మహమ్మద్ కమలపాషా, బుచ్చిబాబు అశోక్, చెన్నారావు, బుల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జేవీఆర్ ఓసీలో దుర్గామాత ను దర్శించుకున్న ఏరియా ఉపాధ్యక్షుడు....

**సత్తుపల్లి అక్టోబర్ 17 ప్రభాత్ వార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోనిజేవీఆర్ ఓసీలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గామాత అమ్మవారిని ఐఎన్టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ, దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లవేళలా ఉండాలని, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సింగరేణి



కార్మికులందరినీ అమ్మవారు చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన సహపంక్తి భోజన కార్యక్రమంలో కోటేశ్వరరావు పాల్గొని నాయకులు, కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పొట్టి కిరణ్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు జగదీష్ మరాటి, శ్రీధర్, పెంపుల్ కమిటీ సభ్యుడు రాము, మైన్స్ కమిటీ సభ్యులు రమేష్, సందీప్, రాంచందర్, తిరుమలరావు, రవి, ఇక్బాల్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ టన్నెల్ పరిశీలించిన ఎంపీ ఎమ్మెల్యేలు....

**సత్తుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామ సమీపంలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఆర్ రఘురామిరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు శనివారం పరిశీలించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ టన్నెల్ పనులు పూర్తి కాగా మిగిలిన 600 మీటర్లు లైనింగ్ పూర్తి కావాల్సి ఉందని, అలాగే మిగిలిన చిన్నపాటి పనులు కూడా రెండు నెలల్లో పూర్తి చేసి గోదావరి జలాలు సత్తుపల్లి ప్రాంతంకు వచ్చే విధంగా కృషి



చేస్తున్నట్లు ఎంపీ వివరించారు. అనంతరం యాతాలకుంటగ్రామంలో ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఎంపీ ఆర్ రఘురామిరెడ్డి శనివారం లబ్ధిదారులకు అందించారు. ఇందిరమ్మ పాలనలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు లు అందించిందని ఈ అవకాశాన్ని పేద ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీ అన్నారు. ఆయనతోపాటు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సీతారామ ప్రాజెక్ట్ డి ఈ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, అధికారులు అనాధికారులు పాల్గొన్నారు.




## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవా ర్త**



తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపును ఇవ్వడంతో పాటు, తెలంగాణ ఉద్యమకారుల ఫోర్టర్ ను ఏర్పాటు చేసి, అర్హులైన తెలంగాణ ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకొనే విధంగా ( టీయూఎస్ ఎస్) తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘ ఫోర్టర్ ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, శనివారం ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కొరకొప్పు రామారావు, మట్టే గురుమూర్తి, జిల్లా విజయ్ కుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ నాగరాజును కలిసిన కాంగ్రెస్ నాయకులు





**కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవా ర్త**

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం " పోలీసు స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ని కలిశారు. ఎస్.ఐ నాగరాజు కి కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం అందించడం తో పాటు శాలువాతో సత్కరించి, నూతన బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలు మరియు ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై ఎస్.ఐ తో చర్చించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు రక్షణ వ్యవస్థతో పాటు పార్టీ పరంగా, ప్రజల పరంగా పూర్తి సహకారం ఉంటుందని పొట్రు అర్జున్ రావు తెలిపారు.

## ఘనంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు..

**కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవా ర్త**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని మధిర రోడ్డు ఆర్యవైశ్య సంఘం



ఆధ్వర్యంలో మరియు 15 వ వార్డు కప్పల బంధం రోడ్డు లక్కినేని వారి వీధి లో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులనుద్దేశించి మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రుల వేళ అమ్మవారి కృపాకటాక్షాలు, ఆశీస్సులు ప్రజలందరిపై సదా ఉండాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఐక్యతతో వర్ధిల్లాలని కోరుతూ కల్లూరు ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యఅతిథి పసుమర్తి చంద్రరావును ఘనంగా సత్కరించారు.

# స్థానిక సమస్యల పై పోరాటాలను ఉద్ధృతం చేయాలి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం

**నేలకొండపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**



స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ శ్రేణులు పోరాటాలను ఉద్ధృతం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. వచ్చే నవంబర్ 15వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తలకు వివిధ సమస్యలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. తొలుత స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కార్యకర్తలు నిత్యం అధ్యయనం చేయాలని తద్వారా సమస్యల పరిష్కారానికి ప్రజలను ఉద్యమ బాట పట్టించాలన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలతో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందించాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో రైతులకు అవసరమైన 24 గంటల విద్యుత్ సరఫరాకు బదులుగా కేవలం 12 గంటలు మాత్రమే ఇస్తున్నారని పక్కనే ఉన్న మధిర నియోజకవర్గంలో 24 గంటల కరెంటు నిరంతరాయంగా అందిస్తున్నారని కార్యకర్తలు చెప్పిన విషయంపై ఆయన తీవ్రంగా స్పందించారు. స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతుల సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ విషయంపై స్థానిక మంత్రి అందుబాటులో ఉన్నాడా లేడా అనే విషయంపై పత్రికల ద్వారా సమాచారం అందించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి సాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న రైతులకు 24 గంటల విద్యుత్తు అందించకపోవడం పై పార్టీ కార్యకర్తలు, నాయకులు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ప్రజలకు అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అధికారుల ప్రమేయం లేకుండా అంతా తానే జోక్యం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మాత్రమే పథకాలను అందిస్తూ నిజమైన నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పార్టీ కార్యకర్తలు తమ్మినేని దృష్టికి తీసుకొచ్చారు. తద్వారా సంక్షేమ పథకాల అమలులో అర్హులైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. పాలేరు పాత కాలువ నీటిని ఇటీవల విడుదల చేసిన అవి చివరి ఆయకట్టు వరకు సరఫరా లేక రైతులు సాగు చేసిన వందలాది ఎకరాలలో వరి పంట నిలువునా ఎండిపోతున్నాయని ఆచార్లగూడెం గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు అమరబోయిన బిక్షం తమ్మినేనికి విన్నవించారు. పాలేరు పాతకాలువకు సరిపడా నీటిని అందించి ఆయకట్టు చివరి భూములలో రైతులు సాగుచేసిన వరి ఎండిపోకుండా కాపాడాలని కోరారు. స్థానికంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారులతో తాను కూడా మాట్లాడతానని స్థానికంగా పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులను ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు ఆందోళనకు పోనుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి కే.వీ. రామిరెడ్డి, సిపిఎం మండల నాయకులు ఏటుకూరి రామారావు, రావెళ్ళ సుదర్శన్ రావు, రచ్చ నరసింహారావు, భూక్య కృష్ణ, దుగ్గి వెంకటేశ్వర్లు, కోదూరు వెంకటాచారి, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, మందడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, బలుసు ప్రమీల, బొడ్డు మధు, మోటాపురం, అనాసాగరం సర్పంచులు ఏలూరి రామారావు, బొడ్డు రాంబాబు, మండడి కోదండ రామారావు, పొన్నం శివరాజు, గుగులోతు వీరు నాయక్, కె.వి చారి, సిరికొండ నాగేశ్వరరావు, అమరబోయిన బిక్షం, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల ఐక్యతతోనే రాజకీయ అధికారం సాధ్యం

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**నేలకొండపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**



కమ్యూనిస్టుల ఐక్యతతోనే రాజకీయ అధికారం సాధ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ప్రజల హక్కుల పరిరక్షణ, సమసమాజ స్థాపనే లక్ష్యంగా కమ్యూనిస్టులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, ఖమ్మం తొలి ఎమ్మెల్యే అమరజీవి కర్నాటి కృష్ణయ్య 28వ వర్ధంతి సభను శనివారం నేలకొండపల్లి నందు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు విడివిడిగా పనిచేయడం వల్ల ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నామని చెప్పారు. ప్రజా ఉద్యమాలకు ఎర్రజెండాలే ధైర్యమని, కమ్యూనిజం అంటే పాలకులకు భయమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ ఎన్నికల్లోనూ కమ్యూనిస్టులు విజయం సాధించారని గుర్తుచేశారు. కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాలంటే పార్టీలు పరస్పర విభేదాలను పక్కనపెట్టి ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. సిపిఎం కేంద్ర కమిటీ పొలిట్‌బ్యూరో సభ్యుడు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని, ఎన్నికల చట్టాల్లో మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ చైర్మన్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు. సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో కర్నాటి కృష్ణయ్య కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని పేదలు, రైతులు, కష్టజీవుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన సాగించిన ఉద్యమ స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య, సీపీఐ మండల కార్యదర్శి మారెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కనకబండి సీతారాములు, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, సిపిఎం మండల కార్యదర్శి కె.వి. రామిరెడ్డి, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పాలేరు నియోజకవర్గ నాయకుడు పగిడికత్తుల రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం, గరుడ సేవ

**నేలకొండపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**



శ్రీ వెంకటేశ్వర స్వామి అధ్యయనం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీ స్వామి వారి కల్యాణోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆ తదుపరి శనివారం గ్రామంలో శ్రీ స్వామివారి గరుడ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో కే.శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, గ్రామ పెద్దలు మైసా శంకర్, చెరుకు రంగయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడి కల నెరవేర్చిన కేటీఆర్,కందాళ

**కూసుమంచి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త ):**



అనారోగ్యంతో బాధపడుతున్న 13 ఏళ్ల బాలుడి కలను కేటీఆర్ నెరవేర్చారు. బాలుడితో స్వయంగా మాట్లాడి అతనితో ఫోటో దిగి ముఖంలో చిరునవ్వును నింపారు. కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం గ్రామానికి చెందిన కర్నె ఆదినారాయణ కుమారుడు వినయ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తన అభిమాన నాయకుడు కేటీఆర్ ను కలిసి ఫోటో దిగాలన్న తన కోరికను కుటుంబ సభ్యుల ద్వారా పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలియజేశారు. దీంతో ఆయన విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో శనివారం హైదరాబాద్ లోని కందాళ ఉపేందర్ రెడ్డి నివాసంలో బాలుడు వినయ్ ను కేటీఆర్ కలిసి, ఆప్యాయంగా మాట్లాడారు. అతని ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సహాయం అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అభిమాన నాయకుడిని కలుసుకుని ఫోటో దిగాలన్న కోరిక నెరవేరడంతో వినయ్, కుటుంబ సభ్యులు కందాళకు, కేటీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బజ్జూరి రాంరెడ్డి మబిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శీలం శంకర్, పెరుమాళ్లపల్లి రామన్న, సుధాకర్, కర్నె లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా సత్యనారాయణ ఎన్నిక

**నేలకొండపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):**



పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడుగా రాయగూడెం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు బెల్లంకొండ సత్యనారాయణ ను ఎన్నుకున్నారు. నల్లగొండలో జరిగిన పీఆర్టీయూ సంఘం రాష్ట్ర నూతన కమిటీ లోకి నేలకొండపల్లి మండలంకు చెందిన ముగ్గురుకు చోటు కల్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా బైరవునిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రేపాల శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి గా ఎన్.వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు. శనివారం నేలకొండపల్లి నందు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ సత్యనారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పీఆర్టీయూ సంఘం బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీలోకి ముగ్గురు కు ప్రాధాన్యత కల్పించినందుకు సంఘం రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముగ్గురు ఎన్నిక పట్ల పలువురు సంఘం ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సై సతీష్ ను కలిసిన ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ

**కూసుమంచి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త ):**



నూతన ఎస్సై కే.సతీష్ ను స్థానిక ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ శనివారం పోలీస్ స్టేషన్ లో కలిశారు. ఆయనకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్సై సతీష్ మాట్లాడుతూ కూసుమంచి గ్రామంలోని శాంతిభద్రతల పరిస్థితులను, పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు తదితర అంశాలపై వెంకటరమణతో చర్చించారు. దేవి శరన్నవరాత్రుల వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, వివాదాలకు తావు ఇవ్వొద్దని, పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు. అదే విధంగా గ్రామంలో అసాంఘిక శక్తులు గొడవలు సృష్టించిన, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు రవాణా చేసిన, వినియోగించిన ఉక్కుపాదం మోపుతామని, ఎవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొక్కిరేణి రామనాథం, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని వైద్య విద్యకు ఐటీడీఏ ఆర్థిక చేయూత

భద్రాచలం, అక్టోబర్ 17(ప్రభాతవార్త):



గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి, తమ లక్ష్యాలను సాధించేలా ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ తరఫున అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ తెలిపారు. ఇందులో భాగంగా భద్రాచలం మండలంలోని సీతానగరం కాలనీకి చెందిన గిరిజన విద్యార్థిని తోడం కార్తిక ఎంబీబీఎస్ విద్యను అభ్యసించేందుకు రూ.50 వేల ఆర్థిక సహాయం మంజూరు చేశారు.వరంగల్‌లోని ఫాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కార్తిక ఎంబీబీఎస్ కోర్సులో ప్రవేశం పొందింది. ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఆర్థిక సహాయం కోరుతూ ఆమె సమర్పించిన దరఖాస్తును పరిశీలించిన పీవో రాహుల్.. శనివారం ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని తల్లి సమక్షంలో రూ.50 వేల చెక్కును అందజేశారు.ఆర్థిక ఇబ్బందులు విద్యాభ్యాసానికి ఆటంకం కాకుండా గిరిజన విద్యార్థులకు అండగా నిలవడం, వారు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా ప్రోత్సహించడం గిరిజన సంక్షేమ శాఖ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వైద్య విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తులో సమాజానికి సేవలందించే దిశగా కార్తిక ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ఓటరు జాబితాపై ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి

**అర్హుల పేర్లు గల్లంతు కావొద్దు..**

**అనర్హులకు చోటు ఉండొద్దు!**

**ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం**

**చేయాలని అధికారులకు సీఈఓ ఆదేశాలు**

కొత్తగూడెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఓటరు జాబితాలో అర్హుల పేర్లు ఉండటంతో పాటు, అనర్హుల నమోదులు లేకుండా నిబంధనల ప్రకారం పరిశీలన జరగాలని స్పష్టం చేశారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్ల సమన్వయంతో పనిచేస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.



**18 ఏళ్లు నిండిన వారందరికీ అవకాశం**

అక్టోబర్ 1వ తేదీని ప్రామాణికంగా తీసుకుని 18 ఏళ్లు నిండిన అర్హులందరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని అధికారులు ఆదేశించారు. ఓటరు నమోదు, తొలగింపులు, వివరాల సవరణల్లో ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

**జిల్లాలో దరఖాస్తుల పరిశీలనకు ప్రాధాన్యం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓల సమన్వయంతో పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. ఓటర్ల నుంచి సేకరించిన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రత్యేక శిబిరాల ద్వారా ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను స్వీకరించి, వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు, జాబితాలో తప్పులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**ఐడీఓసీలో ఘనంగా సంబరాలు**

**పూల పండుగలో సందడి చేసిన మహిళా ఉద్యోగులు**

**జిల్లా ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళా అధికారులు, ఉద్యోగులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలు, కోలాటాలతో సందడి చేశారు. కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతిని, పూలను, మహిళలను గౌరవించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలకమన్నారు. ఉద్యోగ విధుల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడంతో పాటు, పరస్పర స్నేహభావం, ఐక్యతను పెంపొందించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి. వేణుగోపాల్, విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి అనూష, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట పుల్లయ్య, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**ఐటీడీఏ పీవో రాహుల్,**

**సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ**

భద్రాచలం, అక్టోబర్ 17(ప్రభాతవార్త):





తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను గిరిజన గ్రామాల ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఆకాంక్షించారు. ఐటీడీఏ, భద్రాచలం డివిజన్ పరిధిలోని ఆదివాసీ గిరిజన గ్రామాల మహిళలు, ప్రజలకు శనివారం వారు సంయుక్త ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణలో బతుకమ్మ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు. పండుగ ప్రారంభమైనప్పటి నుంచి మహిళలు రోజుకో రూపంలో, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఒకచోట చేరి సంతోషాలను పంచుకోవడం ఈ పండుగ ప్రత్యేకతగా అభివర్ణించారు.సద్దుల బతుకమ్మ రోజున వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేస్తారని వివరించారు. ఈ వేడుకలు మహిళల్లో ఐక్యతను, పరస్పర ఆత్మీయతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల పరిధిలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరికీ వారు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో స్వర్ణ దుర్గమ్మ దర్శనం

**వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**

**విశేష పూజల్లో పాల్గొన్న భక్తులు**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ స్వర్ణ దుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మంగళవాయిద్యాలు, తీర్థపు బిందె, నిత్యార్చనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి పంచామృత స్నపనం, పీఠార్చన, విశేష హోమం, చండీ హోమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి కుంకుమార్చన, శ్రీచక్ర నవావరణార్చన, మహాలక్ష్మి, దుర్గా, చండీ సప్తశతీ పారాయణం, పీఠపూజ తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిపారు. రాత్రి 8 గంటలకు అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టకష్టాలను తొలగించి, అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తూ సర్వమంగళాలను కలుగజేసే తల్లిగా మహాలక్ష్మి దేవిని భక్తులు కొలిచారు. అనంతరం రాత్రి 10 గంటలకు మహా హారతి నిర్వహించి ఆలయ కార్యక్రమాలను ముగించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని



# ఎస్.ఐ.ఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించాలి**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల్లో అసలు ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్17:( ప్రభాతవార్త)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు/జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.



కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్. ఐ. ఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫారం6, ఫారం7, ఫారం8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న విచారణలను పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని తెలిపారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హుల నమోదు, ద్వంద్వ నమోదులు లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తుదారుల అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి అర్హతలను నిర్ధారించాలని సూచించారు. నకిలీ, తప్పుడు, ద్వంద్వ దరఖాస్తులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో 5734 ఫారం6 లు, 394 ఫారం7 లు, 6563 ఫారం8 దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు, త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎస్డీసి సదానందం, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగ పర్యవేక్షకులు ఎం. ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ చివరి నాటికి ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణం, తీగల వంతెన నిర్మాణాలు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**వివిధ అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 17: (ప్రభాతవార్త)

ఖమ్మం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. శనివారం ఖమ్మం కాలువ ఒడ్డు వద్ద మున్నేరు నదిపై నిర్మాణంలో వున్న తీగల వంతెన పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి ఆయా నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తి చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. కళాశాల ప్రహరీ గోడ, హాస్టల్ భవనాలు, అంతర్గత రహదారులు,



ఇతర మౌళిక సదుపాయాల పనులను సమాంతరంగా చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పనుల విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చి ప్రభుత్వ వైద్య కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భవన నిర్మాణాలతో పాటు విద్యుత్ సరఫరా, తాగునీరు, పారిశుద్ధం, అంతర్గత రహదారులు తదితర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ముందుగా గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌కు సంబంధించిన విద్యుత్ పనులను పూర్తి చేసి వినియోగానికి సిద్ధం చేయాలని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌తో పాటు మిగిలిన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. నవంబర్ చివరి నాటికి వైద్య కళాశాలకు సంబంధించిన అన్ని భవనాలను అవసరమైన వసతులతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బాలికల హాస్టల్ నిర్మాణ తుది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. హాస్టల్‌లో అవసరమైన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించాలన్నారు. తుది దశలో ఉన్న పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన పనులను పరిశీలించిన కలెక్టర్, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వంతెనకు సంబంధించిన తుది దశ పనులన్నింటినీ నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. రఘునాథపాలెంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రధాన భవనం, హాస్టల్ భవనాలు, వంటగది, భోజనశాల నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని మౌళిక వసతులు కల్పించేలా పనులు చేపట్టాలని, నిర్మాణాల నాణ్యత విషయంలో ఎలాంటి నిరక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. నీటి సరఫరా కు సంబంధించి చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలను పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ ఎస్ఈ యుగంధర్, రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, వైద్య శాఖ అధికారులు, అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు.టి.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భీముడు, శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక

**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**

**సంఘ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తాం**

సుజాతానగర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంఘాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పి.ఆర్.టి.యు.టి.ఎస్.లో సుజాతానగర్ మండలానికి చెందిన ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు దక్కాయి. పి.ఆర్.టి.యు.టి.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుజాతానగర్ మండల ఉపాధ్యాయులు భీముడు, శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు తమను రాష్ట్రస్థాయి బాధ్యతలకు ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు భిక్షం గౌడ్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డికి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్లతో పాటు తమకు మద్దతుగా నిలిచిన సుజాతానగర్ మండల అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి నరసింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని భీముడు, శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సుజాతానగర్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి బాధ్యతలు చేపట్టడం పట్ల ఉపాధ్యాయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# ఎమ్మెల్యే జారెను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌హెచ్ఓ

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 17,ప్రభాతవార్త



పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓగా ఎస్సై సాయి కిషోర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భం గా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా స్థానిక పరిస్థితులు, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు.

# ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

నెల్లికుదురు అక్టోబర్ 17 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను అధికారులు ఘనంగా నిర్వహించారు వివిధ శాఖల మహిళా అధికారులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి ఆనందోత్సాహాల మధ్య సంబరాలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగారపు కుమార్ తహసిల్దార్ చందా నరేష్ ఐకెపి ఎపిఎం నరేంద్ర కుమార్ పంచాయతీ కార్యదర్శులు ఐకెపి అధికారులు టెక్నికల్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు